# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

శనివారం

28.02.2026


# పేదల జీవితాల్లో వెలుగులు నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ధ్యేయం

- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం.
- పేదల సొంతింటి కల ఇందిరమ్మ ప్రభుత్వంలో నెరవేరుతుంది.
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గీసుగోండ మండలం గంగాదేవి పల్లి సింగ్య తండా దస్రు తండా గ్రామాలలో నూతన ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని, రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి, కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ళను ప్రారంభోత్సవం చేయడం ఎంతో సంతోషకరంగా ఉందని,పేదల కళ్ళలో ఆనందం నింపడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామాలు లేవని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామన్నారు.



# స్వాతంత్ర్య సమరయోధుడు జంగాల పెంటయ్య యాదవ్ వారి వర్ధంతి సందర్భంగా విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించరు

**మల్కాజిగిరి నీలగిరి వార్త**


మల్కాజిగిరి నియోజకవర్గం మీర్జాలగూడలో స్వాతంత్ర్య సమరయోధుడు జంగాల పెంటయ్య యాదవ్ వారి విగ్రహం వద్ద ఘన నివాళులు అర్పించడం జరిగింది ఆయన పుత్రుడు జంగాల శ్రీరామ్ యాదవ్ మాట్లాడుతూసమాజం కోసం, దేశం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం మన బాధ్యత.స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు యాదవ సంఘం నాయకులు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పిచరు ఆయన సేవలను స్మరించుకోవడం స్వాతంత్ర్య పోరాటంలో మరియు నిజాం వ్యతిరేక పోరాటంలో ఆయన చేసిన సాహసోపేతమైన పనులను నెమరువేసుకొవలినేటి యువతకు ఆయన జీవితం ఒక స్ఫూర్తి అని, సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది ఇందులో పాల్గొన్న వారు రామారావు యాదవ్ క్రాంతి యాదవ్ సంతోష్ రాందాస్ (ఉద్యమకారుడు) శ్రీరామ్ యాదవ్ రషీద్ జంగాల వెంకటేష్ యాదవ్ జంగాల శివశంకర్ యాదవ్ శ్రీలత విజయలక్ష్మి వసంత మాధవి జానకి మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు తదుపరి అన్నదాన కార్యక్రమాలు జరిగాయి.




# 2 లక్షల 50వేల విలువ గల ఎల్వోసినీ మంజూరు చేపించిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన మారుపాక దేవరాములు కు అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి తెలియజేయగానే తక్షణమే స్పందించి నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ మరియు ప్రభుత్వం నుండి 2 లక్షల 50 వేల రూపాయలు, ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు డబ్బులను మంజూరు చేపించారు కాగ ఎల్ఓసి మంజూరు చేపించడం పట్ల బాధిత కుటుంబ సభ్యుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.


VEMULA SRINIVASULU, LLM., MBA., O.S.D. TO CHIEF MINISTER GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.2426/CMRF-LOC/2026, Dated:27-02-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R).

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82(R) towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRINIVAS AADI , Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP, dt.:26-02-2026

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of Marupaka Devaramulu, S/O Narsaiah, H.NO 1-89/2 , Lingampet, RAJANNA SIRCILLA to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.2,50,000 (Rupees Two Lakh Fifty Thousand Only) to undergo ptca to lcx, 2 des to plus 1 des under rota / ivl under oct.

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment and thereafter furnish the bills for reimbursment of actual expenditure or above assured amount, whichever is less.

With best wishes,

Yours sincerely,

( Vemula Srinivasulu )

Copy to:
SRI SRINIVAS AADI
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP

Copy to:
Marupaka Devaramulu,
S/O Narsaiah,
H.NO 1-89/2 , Lingampet, RAJANNA SIRCILLA

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

# అమ్మకు ఘన నివాళులు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని సీనియర్ రాజకీయ, కార్మిక నాయకులు చుందూరి రమణ రావు మాతృమూర్తి నాగేశ్వరమ్మ సంవత్సరికం సి.ఇ.ఆర్ క్లబ్ కేంద్రంగా నిర్వహించారు. సింగరేణి నల్ల నెలతో డెబ్బై సంవత్సరాలుగా పెనవేసుకున్న పేగు బంధం చుందూరి రమణ రావు అనురాధ, రవిచందర్ రావు అనుపమ కుటుంబ సభ్యులకు సొంతం. ఆస్తులు అంతస్తుల నడుమ కుటుంబ సంబంధ బాంధవ్యాలకు లెక్కలు వేసుకునే కాలంలో ఇతరుల కష్టం తన కష్టం అనుకొని కుటుంబ సభ్యులకు, బంధువులకు, స్నేహితులకు అందరికి అండగా నిలిచిన సివి రమణ రావు అంటే కోల్ బెల్ట్ వ్యాప్తంగా ప్రత్యేక గౌరవం ఉంది. సమాజంలో ఎంతో గుర్తింపు పొందిన రమణ తన తల్లి నాగేశ్వరమ్మ తన గురువు అంటూ అమ్మ చెప్పిన మాటలు విన్నందుకు ఇలా ఉన్నానని అంటున్నారు. నాగేశ్వరమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పించేందుకు మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే, కార్మిక సంఘాల నాయకులు, వ్యాపారులు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మ గురించి వివరించారు..




# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమస్యలపై

## - మంత్రి పొంగులేటికి వినతి

- ప్రజలపై పడుతున్న అదనపు
- భారం తొలగించాలని జేఏసీ
- డిమాండ్- లిఫ్ట్‌లు, జనరేటర్లు,
- నైన్త్ ఫ్లోర్ పై పెచ్చుల సమస్యలపై
- మంత్రి దృష్టికి ఫిర్యాదు

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

డబుల్ బెడ్‌రూమ్ గృహ సముదాయాల్లో నెలకొన్న పలు సమస్యలను జేఏసీ సభ్యులు రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ప్రజలపై ఆర్థిక భారంగా మారుతున్న ఐదు ప్రధాన సమస్యలను మంత్రికి వివరించారు.మరుగునీటి శుద్ధి కేంద్రం (స్యూ) నిర్వహణ వల్ల నెలకు రూ.5 నుంచి రూ.6 లక్షల వరకు ఖర్చు ప్రజలపై పడుతోందని, అందువల్ల స్యూను డ్రైనేజ్ వ్యవస్థలో కలిపి ఈ భారం తగ్గించాలని కోరారు. లిఫ్ట్‌లకు సంబంధించిన ఇావీజ ఖర్చును ప్రజలపై వేస్తే ఒక్కో 9 అంతస్తుల డబుల్ బెడ్ రూమ్ భవనం సముదాయంపై రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు భారం పడే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం చాలా లిఫ్ట్‌లు పనిచేయడం లేదని, సంబంధిత కాంట్రాక్టర్లు పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి లిఫ్ట్‌లు సక్రమంగా పనిచేసేలా చేసిన తర్వాతే ప్రజలకు అప్పగించాలని విజ్ఞప్తి చేశారు.అలాగే పలు ప్రాంతాలకు ఇప్పటికీ డీజిల్ జనరేటర్లు రాలేదని, అయితే ప్రభుత్వం ఇప్పటికే సంబంధిత కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించిందని పేర్కొన్నారు. వెంటనే జనరేటర్లు అందుబాటులోకి తీసుకు రావాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్‌రూమ్ 9వ అంతస్తు పైన పెచ్చులు లేచిపోవడంపై ప్రజల తప్పు కాదని, ఇది కాంట్రాక్టర్లు మరియు సంబంధిత శాఖల బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని ప్రజలపై భారం పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. మురహరిపల్లి డబుల్ బెడ్‌రూమ్ గృహాల ఆలస్యంపై కూడా మంత్రికి వివరించారు. ఈ సమస్యలను శ్రద్ధగా విన్న మంత్రి, త్వరలో ఫోన్ ద్వారా సమాధానం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు సందీప్, చర్లపల్లి డైరెక్టర్ జంగీర్ పాషా, చర్లపల్లి లబ్ధిదారుడు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థుల భాగస్వామ్యం కావాలి

- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.
- విద్యార్థులు గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.
- విద్యార్థినిలు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీ టీమ్ ని సంప్రదించాలి.
- రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థుల భాగస్వామ్యం కావాలని వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి విద్యార్థులకు పిలుపునిచ్చారు..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

అరైవ్-అలైవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున జిల్లా ఎస్పీ గారి ఆదేశాల మేరకు అగ్రహారం వద్ద గల కె-కన్వెన్షన్ హాల్లో జీచీఎఖ, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ,ట్రాఫిక్ నియమలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఏఎస్పీ గారు మాట్లాడుతూ...విద్యార్థి దశ నుండే రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకోవడం వలన రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చున్నారు. జిల్లాలో ఎస్పీ గారి ఆదేశాల మేరకు అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నా మన్నారు.ట్రాఫిక్ నియమాల ఉల్లంఘన వల్ల జరిగే ప్రమాదాలు కుటుంబాలకు తీవ్ర నష్టం కలిగిస్తాయని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా వాహనం నడిపే సమయాల్లో హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, తప్పని సరి అని, అతివేగం నివారణ, మద్యం సేవించి వాహనం నడపడం,ర్యాష్ ,రాంగ్ రూట్ డ్రైవింగ్ చేయవద్దని విద్యార్థులకు వివరించారు.

**సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అత్యవసరం..**


ప్రస్తుతం సైబర్ నేరాలు విస్తరిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు సోషల్ మీడియా వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అపరిచిత లింకులు క్లిక్ చేయకూడదని, వ్యక్తిగత సమాచారం ఎవరికీ పంచుకోవద్దని హెచ్చరించారు. ఏవైనా అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజ్‌లు వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

**గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి.**

యువత భవిష్యత్తును దెబ్బతీసే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వినియోగం ఆరోగ్యానికి, కుటుంబానికి మరియు సమాజానికి హానికరమని వివరించారు. మత్తు పదార్థాల వ్యసనం చట్టపరమైన చర్యలకు దారితీస్తుందని హెచ్చరించారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి పెట్టి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు.

**మహిళల రక్షణ కోసం జిల్లా షీ టీమ్ సేవలు..**

మహిళల భద్రత కోసం జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షీ టీమ్ నిరంతరం పర్యవేక్షణ చేస్తూ వేధింపులపై కఠిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మహిళలు,విద్యార్థులు ఎలాంటి వేధింపులు గురైన నిర్భయంగా జిల్లా షీ టీమ్ నెంబర్ 87126 56425 కు ఫిర్యాదు చేయాలని,నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని , ఫిర్యాదుదారుల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని సూచించారు.సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తులకు స్పందించకూడదని,గుర్తు తెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం పంచుకో వొద్దని తెలిపారు.మహిళల భద్రతకు జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈకార్యక్రమంలో వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ట్రాఫిక్ ఆర్.ఐ సురేష్, ఎస్.ఐ లు రామ్మోహన్, రాజు,షీ టీమ్ ఏ ఎస్.ఐ ప్రమీల సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




# దాడి నా పై కాదు ప్రజాస్వామ్యం పై దాడి - మంత్రి వివేక్

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**


మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజక వర్గంలో శుక్రవారం మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ క్యాతనపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో జరిగిన దాడి ఘటన పై మాట్లాడారు. ప్రణాళికతో బీ.ఆర్.ఎస్ నాయకులు ఉద్దేశ్య పూర్వ కంగా దాడులు చేయడం జరిగిందని అన్నారు. దాడుల్లో పోలీస్ కానిస్టేబుల్ కు తల పగిలి తీవ్ర గాయాలు కావడం, కాంగ్రెస్ కార్యకర్తకు గాయాలు అయ్యా యని అన్నారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ పాలక వర్గ ఎన్నికను అడ్డుకుంటున్న అని నా పైన దుష్ప్రచారం చేయడం హాస్యా స్పదం అన్నారు. ఈ ఎన్నికల్లో సభ్యుల ఒదరు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికల్లో పాల్గొన్నారని గత ఎన్నికల్లో ప్రజలకు ఓటు వేసే హక్కును బాల్క సుమన్ లేకుండా చేశారని అన్నారు. ఇప్పటి వరకు ఏ ఒక్క బీ.ఆర్.ఎస్ నాయకులను అరెస్టులు చేయడం, తప్పుడు కేసులు పట్టడం వంటివి జరగలేదని అన్నారు. మొదటిరోజు ఆలస్యంగా రావడం మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికలు జరపకుండా వారు ఎన్నికల్లో పాల్గొనకుండా చేసింది సుమన్ అని అన్నారు. రెండవ రోజు మేము మా ఎక్స్ అఫిషియో ఓటు హక్కు వినియోగించు కోవడానికి వెళ్ళగా మమ్మల్ని అడ్డుకొని మా పైన దాడులు చేయడం నా పై దాడి కాదని ఈ దాడి ప్రజాస్వామ్యం పై దాడి అన్నారు. బాల్క సుమన్ రోడ్డు కోన్ తో మా కార్ల పైన విసరడం అందరు చూసారని కావాలనే ప్రణాళికతో ఉద్దేశ్య పూరితంగా దాడులు చేశారని అన్నారు. 2023 ఎన్నికల్లో నేను నామినేషన్ వేయడానికి వెళ్లినప్పుడు కూడా చట్ట ప్రకారం నడుచుకుంటూ వెళ్ళాను అని గుర్తు చేశారు. మేము ఎక్కడ కూడా ఎవరిపైనా చేయి చేసుకోలేదని నేను ఎప్పుడూ హింసను ప్రోత్సాహించలేదని నేను మెదక్ లో ఇన్చార్జి గా ఉండి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేశానని అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని రాబోయే కాలంలో ప్రజలే బుద్ధి చెబుతారని నొక్కిచెప్పారు. కానిస్టేబుల్ కు తీవ్ర గాయాలు అవడంతో బాల్క సుమన్ ను అరెస్ట్ చేయడం జరిగింది తప్ప అందులో తన ప్రమేయం లేదని అన్నారు. 144 సెక్షన్ అమల్లో ఉన్న సమయంలో ఆ సెక్షన్ అర్థం కూడా తెలియని పదేళ్ల పాటు పాలన చేసిన మాజీ ప్రజాప్రతినిధి జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ఇలా చేయడం హింసను ప్రోత్సాహించడం తప్ప మరొక్కటి కాదు అన్నారు. చట్టానికి ఎవ్వరు చుట్టం కాదని వారి పని వారు చేస్తే దీనిలో నా పాత్ర ఉందని కావాలనే బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారు అని అన్నారు. అనంతరం క్యాతనపల్లి రాళ్ళ దాడిలో గాయపడిన నాయకుడు జవీద్ ఖాన్‘ను మంత్రి వివేక్ వెంకటస్వామి పరామర్శించారు. మంద మర్రి పట్టణంలోని బి.1 కార్యాలయంలో అధికారులు, ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు.



# శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయవిగ్రహ పునః ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్15వ వార్డులో ఉన్న శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు నిర్వహించిన విగ్రహ పునః ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో లికుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, హోమాలు ఘనంగా నిర్వహించారు.అనంతరం హన్మంతన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు సమర్పించి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, శాంతి సమృద్ధులతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి మరియు ప్రాంతీయ ప్రజల సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# చిక్కెన్ వింగ్ ఫ్రైస్ కార్నర్, సైనిక్‌పురి, అందుబాటులో నూతనంగా ప్రారంభించారు

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

సైనిక్‌పురి నుండి వాయుపురి సిగ్నల్ వెళు ్తుండగా . నూతనంగా ప్రారంభించిన రెస్టారెంట్ ఈ రెస్టారెంట్‌లో ఫ్రైడ్ చికెన్, వింగ్స్, ఫ్రైస్ వంటి ఆహార పదార్థాలు అందుబాటులో ఉన్నాయి. ఈ రెస్టారెంట్‌ను బోడిగం శ్రీనివాస్ గౌడ్ మల్కాజిగిరి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చేతులు మీదుగా ప్రారంభం జరిగింది బోడిగం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నాణ్యత గల ఆహార పదార్థాలను ప్రజలకు వినియోగదారులకు కస్టమర్లకు అందించాలని కోరుతున్నాను అంటూ తెలిపారు.



# నవాంద్గిలో ఆగిన హుబ్లీ ట్రైన్

- నెరవేరిన చేవేళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ప్రయత్నం

**తాండూరు, ఫిబ్రవరి 27 నీలగిరి వార్త :**

నవాంద్గిలో హుబ్లీ ట్రైన్ ఆగింది. ..చేవేళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేసిన ప్రయత్నం పలించింది. తాండూరు డివిజన్ పరిధిలోని బషీరాబాద్ మండలం నవాంద్గిలో స్టేషన్ లో హుబ్లీ ట్రైన్ ఆగింది. ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం బషీరాబాద్ మండలం నవాంద్గి రైల్వే స్టేషన్ లో హుబ్లీ ట్రైన్ నిలుపుదల సేవలు ప్రారంభమయ్యాయి. చేవేళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిలు హాజరయ్యారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డితో కలిసి జెండా ఊపి రైలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అదే ట్రైన్‌లో ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, యు రమేష్ కుమార్, బాలేష్ గుప్తా, నవాంద్గి సర్పంచ్ వెంకటేష్ మహారాజ్, మార్కెట్ కమిటి చైర్మన్ మాధవరెడ్డి, అజయ్ ప్రసాద్, తదితరులు ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రెండున్నరేళ్లనుంచి నవాంద్గిలో హుబ్లీ ట్రైన్‌ను నిలపాలని ప్రయత్నాలు చేయడం జరిగిందన్నారు. దేశ ప్రధాన మంత్రి, రైల్వే మంత్రులు, జీఎం, ఏజీఎంలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నాపై నవాంద్గి ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నెరవేర్చడం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ హుబ్లీ ట్రైన్ నిలుపుదల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. నవాంద్గిలో హుబ్లీ ట్రైన్ నిలుపుల చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.





ట్రైన్లో ఎంపీ, ఎమ్మెల్యే లు

# బి.ఎన్. రెడ్డి నగర్ లో ఘనంగా 'టీ 24 అవర్స్' టీ కార్నర్ ప్రారంభోత్సవం

**ఎల్బీనగర్ నీలగిరి వార్త :**

బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్ పరిధి వినాయక హిల్స్, రోడ్ నెం.8లో నూతనంగా ఏర్పాటు చేసిన 'టీ 24 అవర్స్' టీ కార్నర్ ను నిర్వాహకుడు జె వెంకటేష్ తన కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నేటి ఉరుకుల పరుగుల జీవితంలో నాణ్యమైన టీ కోసం చూసేవారికి మా ఔట్‌లెట్ ఒక చక్కని వేదిక అవుతుంది. కేవలం రుచికరమైన టీ మాత్రమే కాకుండా, పరిశుభ్రమైన వాతావరణంలో ఉత్తమమైన సర్వీస్‌ను అందించడమే మా ప్రథమ ప్రాధాన్యత. ఇకపై ఈ ప్రాంత ప్రజలకు పగలు, రాత్రి అనే తేడా లేకుండా నిరంతరం మా సేవలు అందుబాటులో ఉంటాయి.ఇక్కడ కేవలం సాధారణ టీ మాత్రమే కాకుండా.. అల్లం టీ, మసాలా టీ, ఇలాచీ టీ, లెమన్ టీ మరియు గ్రీన్ టీ వంటి సుమారు 20 రకాల టీ, కాఫీలు మరియు స్నాక్స్ కూడా అందుబాటులో ఉన్నాయన్నారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా, నాణ్యతలో ఎక్కడా రాజీ పడకుండా తక్కువ ధరకే ఉత్తమమైన టీని అందించడమే మా ధ్యేయం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏనుగు తిరుమల్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కాలనీ అధ్యక్షుడు రాజవర్ధన్ రెడ్డి, జనరల్ సెక్రటరీ శంకర్ నాయక్, అయితగోని



నరసింహ గౌడ్, సతీష్ రెడ్డి, సంజీవ రెడ్డి, అల్లం శ్రీనివాస్, నరసింహారెడ్డి, సతీష్ కుమార్, స్థానిక ప్రముఖులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని, టీ రుచిని చూసి అభినందనలు తెలియజేశారు.

# శానిటేషన్ నిర్వహణ లో ఐ సి సి సి పాత్ర కీలకం

- హన్మకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.
- ఐ సి సి సి కార్యాలయం లో అధికారులు సిబ్బందితో సమీక్షా సమావేశం....

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శానిటేషన్ నిర్వహణ లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్(ఐ సి సి సి) పాత్ర కీలకం అని హన్మకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అన్నారు.శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని ఐ సి సి సి సమావేశ మందిరంలో అధికారులు సిబ్బందితో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ (ఎస్ డబ్ల్యు ఎం)సంబంధిత అంశాలపై నిర్వహించిన సమీక్షా సమావేశం లో పాల్గొని సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ శానిటేషన్ సమర్థవంతంగా నిర్వహించడానికి ఐ సి సి సి పాత్ర అత్యంత ఆవశ్యకమని ఎస్ డబ్ల్యు ఎం లో ఉన్న అన్ని అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ఆయా సెక్టార్ లకు చెందిన అలర్ట్ (హెచ్చరిక) వెళ్లేలా ఏర్పాటు ఉండాలని రాత్రి వేళ లలో విధులు నిర్వహించే శానిటేషన్ వాహనాల కదలికల తో పాటు కాంపాక్టర్ బిన్ లు సరిగా చెత్తను తీస్తున్నారా లేదా పరిశీలించే విధం గా ఏర్పాటు ఉండాలని ఇందుకు సంబంధించిన మొబైల్ యాప్ ను రూపొందించాలని నగరంలో పూర్తి చేసిన వివిధ అభివృద్ధి పనులను జీ ఐ ఎస్ లో నమోదు చేయాలని నగరం లో ఉన్న ఇంటి నంబర్ల సంబంధిత సమాచారాన్ని జీ



ఐ ఎస్ కు అనుసంధించాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమం లో ఐ సి సి సి ఇంచార్జి తేజస్వి ఐ టి మేనేజర్ రమేష్ ఐ సి సి సి ఎక్స్ పర్ట్స్ నరసింహ ఆది నారాయణ బెంజిమిన్ తదితరులు పాల్గొన్నారు.

# నేరెడ్‌మెట్ బస్టాప్ వద్ద మద్యం దుకాణంతో ఇబ్బందులు

- ఎక్సైజ్ శాఖకు మహిళా సంఘాల ఫిర్యాదు

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

నేరెడ్‌మెట్ క్రాస్ రోడ్డులోని శ్రీ కాలనీ బస్టాప్ మరియు ఫుట్ ఓవర్ బ్రిడ్జి సమీపంలో నిర్వహిస్తున్న '9 వైన్స్' మద్యం దుకాణం కారణంగా స్థానిక ప్రజలు, ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మహిళా సంఘాల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. అడ్వకేట్ వి. ప్రసన్న నాయుడు నేతృత్వంలో మహిళా ప్రతినిధులు శుక్రవారం ఎక్సైజ్ శాఖ అధికారులకు ఫిర్యాదు అందజేశారు.ఈ సందర్భంగా వారు మల్కాజ్‌గిరి జిల్లా ఎక్సైజ్ కార్యాలయంలో అధికారులను కలిసి వినతిపత్రం సమర్పించారు. పబ్లిక్ బస్టాప్, ఫుట్ ఓవర్ బ్రిడ్జి వంటి అత్యంత రద్దీ ప్రాంతాల్లో మద్యం దుకాణం కొనసాగడం వల్ల నిత్యం మద్యం మత్తులో ఉన్న వ్యక్తుల న్యూసెన్స్ పెరిగిపోతోందని తెలిపారు.

**ప్రధాన సమస్యలు:**

మహిళల భద్రతకు ముప్పు: బస్టాప్ వద్ద వేచి ఉండే మహిళలు, విద్యార్థినులపై మద్యం మత్తులో ఉన్న వ్యక్తులు అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని, దీంతో ఆ ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొందని పేర్కొన్నారు.

**పాదచారులకు ఆటంకం:**

ఫుట్ ఓవర్ బ్రిడ్జిపై మద్యం సేవించిన వారు గుంపులుగా చేరి రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్నారని, అపరిశుభ్రత పెరిగిందని తెలిపారు.

**నిబంధనల ఉల్లంఘన:**

బహిరంగ ప్రదేశాలు, బస్టాప్‌లు వంటి



సున్నితమైన ప్రాంతాల సమీపంలో మద్యం విక్రయాలు జరపడం ఎక్సైజ్ నిబంధనలకు విరుద్ధమని గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రజారోగ్యం, భద్రత దృష్ట్యా ఎక్సైజ్ అధికారులు తక్షణమే స్పందించి దుకాణంపై విచారణ జరపాలని వారు కోరారు. నిబంధనలు ఉల్లంఘించినట్టు తేలితే సదరు మద్యం దుకాణం లైసెన్స్‌ను రద్దు చేయాలని లేదా ఆ ప్రాంతం నుంచి ఇతరత్రా తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ వి. ప్రసన్న నాయుడు, కె. గీతామూర్తి, అంజలి దేవి తదితర మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# నిజాంపేటలోని డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతా

- మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి రమేష్ ) కుత్బుల్లాపూర్ :**

ఈరోజు నిజాంపేట భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిజాంపేట సర్కిల్ పరిధిలో గల డంపింగ్ యార్డ్ వలన ప్రజలు పడుతున్న ఇబ్బందులను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్‌లి గారిని షామీర్పేటలోని ఎంపీ గారు ఆఫీసులో కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా బిక్షపతి యాదవ్ ఎంపీ గారితో మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన చెత్తను రోజువారీగా డంప్ యార్డ్ నుండి జవహర్ నగర్లో గల డంపింగ్ యార్డ్ కి ట్రక్కుల ద్వారా తరలించడం జరుగుతుంది కానీ ఆ తరలింపులో కూడా అనేక అవకతవకలు జరుగుతున్నాయని గతంలో వివరాలతో సహా తెలియజేయడం జరిగింది. దీనిని గుర్తించిన అప్పటి నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గోపి ఐఏఎస్ గారు డంపింగ్ యార్డ్ లోనే బయో మైనింగ్ మిషన్ ఏర్పాటు చేయడం జరిగింది కానీ చెత్త మాఫియా కి లంచాలకి మరిగిన ఇక్కడి అధికారులు ప్రజాప్రతినిధులు ఆ మిషన్ ఉపయోగించకుండా తర్వాత కాలంలో అది కనుమరుగేలా చేశారని కమిషన్లకు కక్కుర్తి పడుతూ ప్రస్తుతం నిజాంపేట సర్కిల్లో డ్రై రిసోర్స్ కలెక్షన్స్ సెంటర్ ఐ=జజ ఐతీఎ =వంశీబతీఎవ జశీశ్రీశ్రీవష్‌ఱశీఅ జవత్‌తీవ ఉన్నప్పటికీ దానిని వినియోగించకుండా ప్రజల వద్ద నుండి స్వీకరించిన చెత్తను థర్డ్ పార్టీ వెండర్లకి ఇచ్చి ట్రక్కుల ద్వారా జవహర్ నగర్ కు తరలిస్తున్నారని ఆ తరలింపులో కూడా ప్రతిసారి జాప్యం జరగడం వలన డంప్ యార్డ్ లో చెత్త పేరుకుపోయి చెత్త నుండి వచ్చే దుర్వాసన ద్వారా శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారని అలాగే దోమల సమస్యతో పక్కన ఉన్న కాలనీలైన బండారి లేఅవుట్ ,సాయి నగర్, రాజీవ్ గురుకల్వ, డబుల్ బెడ్రూమ్స్ జర్నలిస్ట్ కాలనీ లోని ప్రజలు డెంగ్యూ మలేరియా వంటి రోగాలతో ఆసుపత్రుల పాలవుతున్నారు అని కమిషనర్ గారికి అనేక వినతి పత్రాలు సమర్పించినప్పటికీ



సమస్య మాత్రం యధావిధిగా కొనసాగుతుంది అని అదేవిధంగా ప్రజలు అనేక పన్నులు పే చేస్తున్నప్పటికీ ప్రజల దగ్గర నుండి ఉచితంగా చెత్తను స్వీకరించకుండా ప్రతి ప్లాట్ నుండి మినిమం 100 రూపాయల నుండి 300 వసూలు చేయాలని చూస్తున్న ప్రస్తుత నిజాంపేట సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గారు వెంటనే ప్రజలపై ఆ భారం మోపకుండా కంప్రెసింగ్ ట్రక్కుల ద్వారా చెత్తను ప్రజల దగ్గర నుండి స్వీకరించి డ్రై రిసోర్స్ కలెక్షన్స్ సెంటర్ వినియోగించడం వలన ప్రజల పైన భారం మోపకుండా ఉండడమే కాకుండా చెత్త సమస్య కూడా పరిష్కారం దొరుకుతుందని.అలాగే చెత్త సమస్య గురించి గత ఐదు సంవత్సరాలుగా ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని గౌరవ మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ గారి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే నిజంపేట సర్కిల్ లోని డంపింగ్ యార్డ్ ,దోమల సమస్యకు పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవడానికి సంబంధిత అధికారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారం చూపుతానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిక్షపతి యాదవ్ తో పాటుగా సెక్రెటరీ పాండు బీజేవైఎం అధ్యక్షుడు రాజేష్ ముదిరాజ్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ జెడ్పిహెచ్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థులకు పరీక్ష సామాగ్రిఅందజేత

- లయన్ఎం జె ఎఫ్ , డి సి గాజుల రాజేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని 122 మందికి
- జన్మదిన ముందస్తు.. నేడు పలు సేవా కార్యక్రమాలు
- ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కంప్యూటర్ - ప్రభుత్వ ఉన్నత పాఠశాల బాలుర పరీక్ష సామాగ్రి అందజేత
- గాజుల రాజేష్ సేవలను కొనియాడిన ఉపాధ్యాయులు లయన్స్ క్లబ్ సభ్యులు

**దేవరకొండ నీలగిరి వార్త**

మానవత్వం సేవ తత్పరత సాటి మనిషికి సహాయం చేయాలన్న మంచి మనసు అంతకుమించి తన పుట్టినరోజు నాలుగు గోడల మధ్య కాకుండా పేద విద్యార్థుల మధ్యన వారి అవసరాలు తీర్చడం కోసం తన వంతుగా ఆర్థిక సహాయాలు అందించి జన్మదినాన్ని జరుపుకున్న లయన్ ఎం జె ఎఫ్ డిసి గాజుల రాజేష్ అని లయన్స్ క్లబ్ లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర సభ్యులు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర దేవరకొండ ఆధ్వర్యంలో లయన్ ఎం జె ఎఫ్ గాజుల రాజేష్ శుక్రవారం దేవరకొండ జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల లో పదవ తరగతి చదువుతున్న



122 మందికి పరీక్ష సామాగ్రిని క్లబ్బు సభ్యులతో కలిసి అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర సభ్యులు రాజేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సహస్ర చార్టెడ్ ప్రెసిడెంట్ దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాజేష్ ఎన్నో క్లబ్బులకు మార్గదర్శకులుగా ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని పేద విద్యార్థుల ఉన్నతి కోసం తాను అనేక సేవా కార్యక్రమాలను గత 30 సంవత్సరాలుగా కొనసాగిస్తున్నారని తెలిపారు. మరికొన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రేబక, ప్రెసిడెంట్ శిరందాస్ భాగ్యలక్ష్మి, ఫాస్ట్ ప్రెసిడెంట్ గాజుల ఉషారాణి, మధుబాల ,సముద్రాల వనజ, సిరందాసు శివపార్వతి, జెడ్ సి వనం శ్రీనివాసులు ఉపాధ్యాయునిలు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి అందజేత

- ఎం జె ఎఫ్ లయన్ డి సి గాజుల రాజేష్ ఆర్థిక సహాయంతో 41 మంది విద్యార్థులకుపరీక్ష సామాగ్రి అందజేత

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ లయన్స్ క్లబ్ ఎం జె ఎఫ్ డిసి లయన్ గాజుల రాజేష్ పుట్టినరోజు పురస్కరించుకొని వారి ఆర్థిక సహాయంతో దేవరకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న 41 విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను అందించారు అందించడం జరిగిందని లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ లయన్ నల్లమాద నారాయణరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా దాతను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ నల్లమాద నారాయణరెడ్డి, జెడ్సి వనం శ్రీనివాసులు ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి ఘనంగా శాలువతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ప్రెసిడెంట్ లయన్ నారాయణరెడ్డి మాట్లాడుతూప్లాస్టిక్ నిర్మూలన ,పర్యావరణ పరిరక్షణ , పరీక్షలు అంటే భయాన్ని వీడాలని, చిన్నపిల్లలకు క్యాన్సర్ నివారణ కోసం తీసుకోవాల్సినటువంటి జాగ్రత్తలపై ఆయన అవగాహన చేశారు .ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ లయన్ నల్లమాద లయన్స్ క్లబ్ జెడ్ సి వనం శ్రీనివాసులు , ఎం జె ఎఫ్ డి సి లయన్ గాజుల రాజేష్, ప్రధానోపాధ్యాయులు నరసింహారెడ్డి, ఉపాధ్యాయినీ ఉపాధ్యా విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# అభివృద్ధి చేస్తాను ...అందరూ సహకరించాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది.

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి కట్టుబడి వున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. శుక్రవారం నాడు మున్సిపల్ చైర్మన్ గా మొరిశెట్టి నివేదిత లక్షాది పదవి భాధ్యతలు చేపట్టారు. సూర్యాపేట మున్సిపాలిటీ కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఉదయం11:30 నిమిషాలకు మొరిశెట్టి నివేదిత లక్షాది మున్సిపల్ చైర్మన్ గా పదవి భాధ్యతలు చేపట్టారు. వేద పండితుల ఆశీర్వచనాలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫి వుల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, కౌన్సిలర్ లు పాల్గొన్నారు. సూర్యాపేట మున్సిపాలిటీ లో 15 వ ఆర్థిక సంఘం నిధులతో మున్సిపాలిటీలో మంచినీటి సరఫరా కు సంబంధించిన ఫైల్ పై చైర్ పర్సన్ తొలి సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు, రాజకీయ నాయకులు, వ్యాపారులు, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పాల్గొని చైర్ పర్సన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది మాట్లాడుతూ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్





కుమార్ రెడ్డి సహకారంతో ప్రభుత్వం నుండి నిధులు తీసుకుని వచ్చి సూర్యాపేట మున్సిపాలిటీ ని అభివృద్ధి చేస్తామని చెప్పారు. దశల వారి గా మున్సిపాలిటీ ని అభివృద్ధి చేస్తామని, పారిశుద్యం, మంచినీటి సరఫరా కు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. 48 వార్డులలో వున్న సమస్యలు తెలుసుకుంటామని, కౌన్సిలర్ లతో చర్చించి నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. శివారు ప్రాంతాలలో మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని చెప్పారు. సూర్యాపేట ను సుందరమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దడం కోసం ప్రజలు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమీషనర్ హన్మమంతరెడ్డి, ఇ ఇ కిరణ్, , డి ఇ సత్యారావు, టిపివో సోమయ్య, ఆర్వో కళ్యాణి, సానిటరి ఇన్స్‌పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ లు గౌసుద్దిన్, ఎస్ ఎ స్ ఆర్ ప్రసాద్, యాదగిరి, మెప్మా ఇంఛార్జ్ శ్వేత, వార్డు ఆఫీసర్లు, జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## మునగాల గ్రామంలో మహిళ శ్రీ శక్తి భవనానికి శంకుస్థాపన చేసిన సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్

- మహిళల అభివృద్ధికోసం ప్రభుత్వం కృషి సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 27**

మునగాల:మండలకేంద్రంలోని శుక్రవారం మహిళా శ్రీ శక్తి,పొదుపు సంఘం భవన నిర్మాణానికి గ్రామసర్పంచ్ శ్రీమతి నల్లపాటి ప్రమీల శ్రీనివాస్,శంకుస్థాపనచేశారు. ఈసందర్భంగా సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ మాట్లాడుతూ.. భవనం నిర్మాణం పూర్తయితేమహిళాసంఘాలకార్యకలాపాలకు ఎంతో వెసులు బాటు కలుగు తుందని అన్నారు.రానున్న రోజుల్లో గ్రామాన్ని,ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామంలో నాయకులు ప్రజలుపార్టీలకు అతీతంగా సహాయ సహకారాలు అందించాలనిఆమెఅన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతి రాజ్ ఏ.ఈ.వసంత, ఏపీఓ శైలజ, గ్రామపంచాయతీ కార్యదర్శి టి చంద్రశేఖర్, ఉపసర్పంచ్ కాసర్ల వెంకట్, కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పుల జానకిరెడ్డి, ఉప్పుల యుగంధర్ రెడ్డి, కాసర్ల బోసు, గ్రామపంచాయతీ పాలకవర్గసభ్యులు వల్లోజు వసంత్ కుమార్, యాతకుల సుధీర్, దేవరం శ్రీనివాస్ రెడ్డి,పంది జాను, మనోజ్,మాజీ సర్పంచి చింతకాయల ఉపేందర్,గుండు నాగేశ్వరరావు,రవి,ఈ.వో.ఏ. లుపొదుపు సంఘంబంధం అధ్యక్షురాలు, గ్రామస్తులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# మైనర్ లకు వాహనాలు ఇవ్వవద్దు

- మైనర్ డ్రైవింగ్‌పై సూర్యాపేట ట్రాఫిక్ ఎస్సై సాయిరాం హెచ్చరికలు, కఠిన చర్యలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణం లో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ ఫోకస్ పెట్టడం జరిగిందని ట్రాఫిక్ ఎస్సై సాయిరాం తెలిపారు. అరైవ్ ఆలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా జిల్లా కేంద్రంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రోడ్డు నియమ నిబంధన పట్ల ప్రజలను చైతన్యవంతం చేస్తున్నామని అన్నారు. రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా జిల్లా ఎస్పీ నర్సింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు మండల పరిధిలో మైనర్ డ్రైవింగ్ చిన్న పిల్లలు వాహనాలు నడపడం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం తల్లిదండ్రులు చేసే నేరమని, పిల్లలురోడ్డు ప్రమాదాలకు గురైనా, కారణమైనా తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. వాహనాలు ఇస్తే పిల్లల సరదా కాస్త విషాదమవుతుందని సూచించారు. అనేకచోట్ల మైనర్ డ్రైవింగ్ వల్ల రోడ్డు ప్రమాదాలు నమోదు అవుతూ చాలామంది పిల్లలు మృత్యువాత పడుతున్నారని వికలాంగులుగా అవుతున్నారని గుర్తు చేశారు. కావున తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధగా ఉండాలని ఎట్టి పరిస్థితుల్లో వారికి వాహనాలు ఇవ్వకూడదని కోరారు.




మండల వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్ పై ప్రతిరోజు తనిఖీలు నిర్వహిస్తామని ఎవరైనా మైనర్ డ్రైవింగ్ చేస్తూ దొరికినట్లైతే అలాంటి వారిపై మరియు ప్రోత్సహిస్తున్న వాహన యజమానిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## కర్ల రాజేష్ మృతదేహానికి ఎయిమ్స్ వైద్యుల రీ-పోస్టుమార్టం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 27**

మునగాల:కోదాడ పట్టణంలో సంచలనం సృష్టించిన కర్ల రాజేష్ మృతి కేసులో శుక్రవారం కీలక ఘట్టం పూర్తయింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన బీబీనగర్ ఎయిమ్స్ (ఝ××మీా) వైద్య నిపుణుల బృందం కోదాడలో రాజేష్ మృతదేహానికి పునః శవపరీక్ష (రీ-పోస్టుమార్టం) నిర్వహించింది. ఎయిమ్స్ ఫోరెన్సిక్ మెడిసిన్ విభాగాధిపతి (నూణ) డాక్టర్ ప్రగ్నేష్ పార్మర్ నేతృత్వంలో డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ అశ్వినిలతో కూడిన బృందం ఈప్రక్రియను పూర్తి చేసింది. నల్గొండ డీఎస్పీ జి. రవి పర్యవేక్షణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## మంచినీటి సమస్య రాకుండా చూస్తా!

- వేసవికాలం మంచినీటి సమస్య ఉత్పన్నమైతే తక్షణం స్పందిస్తా!
- జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో నీటి సరఫరా పరిశీలన చేసిన కౌన్సిలర్ కె.రూప్లనాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని 16 వార్డు పరిధిలో మంచినీటి సమస్య ఎక్కడ ఉత్పన్నమైన వెంటనే స్పందిస్తానని 16వ వార్డు కౌన్సిలర్ కేతావత్ రూప్ల నాయక్ అన్నారు. వేసవికాలం వ్యాపిస్తున్న దృశ్య మంచినీటి సమస్య తలెత్తకుండా మున్సిపల్ వాటర్ సిబ్బంది పర్యవేక్షించి సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. శుక్రవారం వార్డులోని జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశాలలో నీటి సరఫరా సిబ్బందితో కలిసి పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నాడు. ఎక్కడ నీటి సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరుతూ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో సహాయ శానిటరీ సూపర్వైజర్ శరత్ , నీటి సరఫరా సిబ్బంది షాకీర్ కౌన్సిలర్ వెంట ఉన్నారు.



## బ్రాంజ్ డైరెక్టర్ అవార్డు అందుకున్న లకుమారపు మల్లయ్య

- లియో లైఫ్ మార్కెట్ మార్కెట్ డైరెక్టర్లుగా ప్రమోషన్ పొందిన వారికి శుభాకాంక్షలు

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రతి పనిలో శ్రమ పట్టుదల అంకితభావం కృషి అనుకున్న లక్ష్యాలను నెరవేరేవి దాకా విశ్రమించకుండా పనిచేసే విజయాలను సాధించాలని అప్పుడే మనము సాధించే గొప్పతనం నలుగురికి తెలుస్తుందని లియో లైఫ్ మార్కెటింగ్ సభ్యులు అన్నారు. శుక్రవారం బ్రాంచ్ డైరెక్టర్ అవార్డును లకుమారపు మల్లయ్య అందుకున్నారు.హైదరాబాద్ లియో లైఫ్ మార్కెటింగ్ ఆఫీసులో ఈరోజు జరిగిన సమావేశంలో లీయో లైఫ్ మార్కెట్ డైరెక్టర్ గా ప్రమోషన్ తీసుకున్నందుకు మిత్రులందరికీ శుభాకాంక్షలు దేవ రకొండ టీంకు శుభాభివందనములు.



# వాహనదారులు నిబంధనలు పాటించాలి

- సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్

నీలగిరి వార్త, సూర్యాపేట:-

వాహనదారులు నియమ నిబంధనలు పాటించాలని సూర్యాపేట డిఎస్పి ప్రసన్న కుమార్ అన్నారు. సూర్యాపేట జిల్లా ఎస్పి నర్సింహా ఐపిఎస్ ఆదేశాల మేరకు ఎరైవ్ ఎలైవ్ 2026 ప్రోగ్రామ్ లో భాగంగా శుక్రవారంరోజు సాయంత్రం సూర్యాపేట పట్టణములో ఆరు చోట్ల స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. సూర్యాపేట పట్టణములోని నారాయణ జూనియర్ కాలేజీ వద్ద పట్టణ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ వెంకట్ సమక్షములో జరిగిన ఎరైవ్ ఎలైవ్ ప్రోగ్రాం కు ముఖ్య అతిదిగా సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ హాజరు అయినారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ప్రసన్నకుమార్ మాట్లాడుతూ విధ్యార్థులకు రోడ్ సేఫ్టీ గురించి, నెంబర్ ప్లేట్ టాంపరింగ్, వెహికల్ మోడిఫికేషన్, సీట్ బెల్ట్ గురించి, హెల్మెట్ యొక్క ప్రాముక్యతను వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిగే ప్రమాదాల గురించి, ఓవర్ లోడ్ గురించి, సెల్ ఫోన్ డ్రైవింగ్ గురించి వివరించారు. వాహనాలను రవాణా శాఖ ఇన్స్ పెక్టర్ తో తనిఖీ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ ఐ సాయిరాం, సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొన్నారు.




# మంత్రి ఉత్తమ్ మాదిగలకు తీరని ద్రోహం చేశారు.. కేసును రాజీ చేసే కుట్రలు ఆపాలి: మంద కృష్ణ మాదిగ

- నిందితుడైన ఎస్సైని కాపాడేందుకు మంత్రి తాపత్రయం
- ఎస్సీ, ఎస్టీ చట్టం ప్రకారం వచ్చే లబ్ధిని తానే ఇస్తున్నట్లు గొప్పలు చెప్పుకుంటారా?
- 100 రోజులుగా పరామర్శించని మంత్రిని ఎలా నమ్ముతాం?

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 27

మునగాల:కోదాడ దళిత యువకుడు కర్ల రాజేష్ మృతి కేసులో స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణంగా ఉందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ధ్వజమెత్తారు. రాజేష్ కుటుంబానికి అండగా ఉండాల్సిన మంత్రి, కేసును రాజీ చేయాలని చూడటం సిగ్గుచేటని విమర్శించారు. చట్టబద్ధంగా

**వచ్చేవాటిని తానే ఇస్తున్నట్లు ప్రచారం:**

“కర్ల లలితమ్మకు ఇల్లు, పెన్షన్, ఉద్యోగం, భూమి వంటివి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం పరిధిలో భాగంగానే వస్తున్నాయి. ఇవి ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా ఇవ్వాల్సినవి. కానీ మంత్రి ఉత్తమ్ తానే ఇస్తున్నట్లుగా గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదం“ అని మంద కృష్ణ ఎద్దేవా చేశారు. 100 రోజులు గడిచినా బాధిత కుటుంబాన్ని పరామర్శించే తీరిక లేని మంత్రి, ఇప్పుడు ఆదుకుంటానంటే ఎలా నమ్ముతామని ప్రశ్నించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఎస్సై సురేష్ రెడ్డిని కాపాడేందుకు మంత్రి ఉత్తమ్ మరియు ఆయన భార్య పద్మావతి రెడ్డి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని మంద కృష్ణ ఆరోపణ చేశారు. కేవలం ఒక బీసీ సిఐని సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్నారు. కానీ ఘటనకు ప్రధాన కారకులైన ఎస్సై సురేష్ రెడ్డి, డీఎస్పీపై ఎందుకు చర్యలు తీసుకోలేదు అని నిలదీశారు. ఎస్సైని




రక్షించే క్రమంలో మంత్రి ఎస్సీ కమిషన్‌ను సైతం ప్రభావితం చేసే ప్రయత్నం చేశారని విమర్శించారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాదిగలకు తీరని ద్రోహం చేశారని, న్యాయం కోసం తాము ఎందాకైనా పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు. ఎన్ని కుట్రలు చేసినా అంతిమంగా ధర్మం, న్యాయమే గెలుస్తుందని ఆశిస్తున్నాం. న్యాయాన్ని బ్రతికించుకునేందుకు ప్రాణాలకు తెగించి పోరాటం చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున పాల్గొన్న ఎమ్మార్పీఎస్ శ్రేణులు రాజేష్‌కు న్యాయం చేయాలంటూ నినదించారు.

# మునగాల పోలీస్ స్టేషన్ పరిదిలో ఖానాబంది తనిఖీల నిర్వహణ

- మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు...
- ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.రామకృష్ణారెడ్డి.

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 27

మునగాల:అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మునగాల పోలీస్ స్టేషన్ పరిధి జాతీయ రహదారి 65 పై మొద్దులచెరువు స్టేజి వద్ద సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పోలీసు నాఖాబంది నిర్వహించి తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, పోలీస్ శాఖ ప్రభుత్వము రోడ్డు భద్రత పట్ల అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేసుకున్నప్పటికీ అనేక చోట్ల రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఈ రోడ్డు ప్రమాదాలకు కారణం వాహనదారుల, ప్రజల అజాగ్రత్త, మానవ తప్పిదం అని అన్నారు. రోడ్డు నియమాలు ముందస్తు జాగ్రత్తల పట్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని. జిల్లా ఎస్పీ నర్సింహ గారి ఆదేశాల మేరకు మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి తనిఖీలు చేపట్టామని అన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలని కోరారు. పిల్లలకు వాహనాలు ఇస్తే సరదా కాస్తా విషాదమవుతుందని గుర్తు చేశారు. వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురవుతూ ఇతరులను కూడా ప్రమాదాలకు గురి చేస్తున్నారని తెలిపారు.



# రాజేష్ కేసులో వాస్తవాలను దాచిపెడితే సహించం.. కుట్రలను బట్టబయలు చేస్తాం: మంద కృష్ణ మాదిగ

- 100 రోజుల తర్వాత రీ-పోస్టుమార్టం చేయడంపై ఎమ్మార్పీఎస్ అధినేత ఆగ్రహం
- నిందితులను కాపాడేందుకే పోలీసుల జాప్యం: బీబీనగర్ ఎయిమ్స్ పర్యవేక్షణలో శవపరీక్ష

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 27

మునగాల:కోదాడ పట్టణంలో 100 రోజుల క్రితం అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన (లాకప్ డెత్) కర్ల రాజేష్ మృతదేహానికి ఎట్టకేలకు రీ-పోస్టుమార్టం నిర్వహించడాన్ని ఎమ్మార్పీఎస్ పక్షాన స్వాగతిస్తున్నామని ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ తెలిపారు. శుక్రవారం బీబీనగర్ ఎయిమ్స్ వైద్యుల బృందం ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రక్రియపై ఆయన స్పందిస్తూ, ప్రభుత్వం మరియు పోలీసు యంత్రాంగంపై విమర్శలు గుప్పించారు.

**ఉద్దేశపూర్వక జాప్యంపై మండిపాటు:**

“రాజేష్ మరణించిన మొదటి వారంలోనే రీ-పోస్టుమార్టం చేసి ఉంటే మృతికి గల కారణాలు స్పష్టంగా తెలిసేవి“ అని మంద కృష్ణ పేర్కొన్నారు. కాలం గడిచేకొద్దీ మృతదేహం కుళ్ళిపోయి, ఒంటిపై ఉన్న గాయాలు కనపడకుండా పోతాయనే దురుద్దేశంతోనే పోలీసులు 100 రోజుల పాటు కాలయాపన చేశారని ఆరోపించారు. జాతీయ ఎస్సీ కమిషన్ రెండు నెలల క్రితమే ఆదేశాలు జారీ చేసినప్పటికీ, పోలీసు యంత్రాంగం వాటిని బేఖాతరు చేయడం వెనుక నిందితులను కాపాడే కుట్ర దాగి ఉందని ధ్వజమెత్తారు.

**ఎస్సీ కమిషన్ నోటీసుల వల్లే కదలిక:**

ఫిబ్రవరి 19న ఎస్సీ కమిషన్ మరలా నోటీసులు ఇవ్వడంతోనే ఇప్పుడు పోలీసులు హడావిడిగా రీ-పోస్టుమార్టం చేస్తున్నారని, మరి గత 90 రోజులుగా ఎందుకు మౌనంగా ఉన్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. “మా డిమాండ్లను, కమిషన్ ఆదేశాలను పట్టించుకోకుండా ఇన్నాళ్లూ జాప్యం చేయడం అంటే ఉద్దేశపూర్వకంగా నిందితులకు కొమ్ముకాయడమే“ అని దుయ్యబట్టారు.

**అధికారుల కుట్రలను బట్టబయలు చేస్తాం:**

రీ-పోస్టుమార్టం నివేదికలో కేవలం వాస్తవాలు మాత్రమే ఉండాలని, న్యాయం గెలిచేలా రిపోర్టు ఉండాలని మంద కృష్ణ స్పష్టం చేశారు. “పై అధికారులు ఇప్పటికే ఈ కేసును తారుమారు చేసేందుకు కుట్రలకు తెరలేపారు. ఒకవేళ ఎవరైనా నివేదికను ప్రభావితం చేయాలని చూస్తే, అన్ని ఆధారాలతో సహా వారిని బట్టబయలు చేస్తాం“ అని హెచ్చరించారు.

**నివేదికపైనే అందరి దృష్టి:**

బీబీనగర్ ఎయిమ్స్ ఫోరెన్సిక్ నిపుణులు డాక్టర్ ప్రగ్నేష్ పార్మర్ బృందం అందించే నివేదిక ఆధారంగా తమ తదుపరి కార్యాచరణ ఉంటుందని మంద కృష్ణ తెలిపారు. రాజేష్ కుటుంబానికి పూర్తిస్థాయి న్యాయం జరిగే వరకు, దోషులు కటకటాల వెనక్కి వెళ్లే వరకు ఎమ్మార్పీఎస్ పోరాటం ఆపబోదని స్పష్టం చేశారు.



# చిల్లంచర్ల వరలక్ష్మి మృతి బాధాకరం“ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

- కమ్యూనిస్టు ఉద్యమ శ్రేయోభిలాషి వరలక్ష్మి. సిపిఐ రాష్ట్రకార్యవర్గసభ్యులు కన్నా చంద్రశేఖర్

మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:, ఫిబ్రవరి 27

మునగాల:తెలంగాణ సాయుధ పోరాట యోధులు స్వతంత్ర సమరయోధులు కామ్రేడ్ చిల్లంచర్ల రఘునాథం సతీమణి చిల్లంచర్లవరలక్ష్మి మృతి అత్యంత బాధాకరమని కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు, శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన ఆమె పార్థివ దేహాన్ని ఆయన సందర్శించి ఆమె పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళు లర్పించారు,అదేవిధంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్న చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు వరలక్ష్మి పార్థీవదేహాన్ని సందర్శించి ఆమె మృతదేహం పై పార్టీ జెండాను కప్పి జోహార్లు అర్పించారు, అనంతరం వారు మాట్లాడుతూ, మునగాల పరగాన ప్రజా పోరాటాల నిర్వహణలో రఘునాథం కారు నిర్వహించిన ఉద్యమాలలో వరలక్ష్మి సహకారం మరువలేనిది అని, రఘునాథం అజ్ఞాతంలో ఉన్నప్పుడు 9 మంది సంతానంతో తన కుటుంబాన్ని తన రెక్కల కింద సాధుకుని అటు ఉద్యమానికి ఇటు కుటుంబానికి వారధిగా నిలిచిన ఉద్యమ శ్రేయోభిలాషివరలక్ష్మి అన్నారు, ఆమె మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరని లోటని, అయినా వారి జ్ఞాపకాలు చిరస్థాయిగా ఉంటాయి అన్నారు, సాయుధ పోరాట కాలంలో గానీ ఆ తర్వాత కమ్యూనిస్టు పార్టీ నిర్మాణంలో గాని నిరంతరం రఘునాథం ఆ పనిలో నిమగ్నమై ఉన్న సందర్భాలలో అనేకమంది నాయకులు కార్యకర్తలు, కుటుంబ శ్రేయోభిలాషులు మరెందరో ఆ ఇంటికి వస్తూ పోతుండే వారిని, వారందరికీ భోజనాలు సమకూర్చే పనిలో కొన్ని సంవత్సరాలుగా ఆమె రాత్రి పగలు అని తేడా లేకుండా ఇంటికి వచ్చిన వారిని భోజనం పెట్టి కమ్యూనిస్టు ఉద్యమానికి కన్నతల్లిలా ఆదరించిందని ఆమె సేవలను ఈసందర్భంగా కొనియాడారు, మునగాల పరగాన ప్రాంతంలో సిపిఐ పార్టీ విస్తరణ కోసం ఆమె నిర్వహించినపాత్రమ రువలేనటువంటిది, అని ఆ వ్యక్తుల యొక్క జ్ఞాపకాలు ఈనాటి సమాజం



గుర్తుంచుకోవాలని అలాంటి ఉద్యమ నేపథ్యానికి సారథ్యం వహించిన కుటుంబంలో జీవించటం మరణించటం గొప్ప సాహసం అని ఆమెకు విప్లవ జోహార్లు అర్పించారు, ఈకార్యక్రమంలో ఆమె భౌతిక దేహాన్ని సందర్శించి నివాళు లర్పించిన వారిలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, సిపిఐ సీనియర్ నాయకులు మామిడి చిన్న రాములు, సిహెచ్ సీతారాం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు మరియు విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగులు అరవపల్లి శంకర్, ఓరుగంటి రవి, ఆమె కుటుంబ సభ్యులు ఠాగూర్ బాబు, కందిబండ సత్యనారాయణ, గిరి, అనసూయ, ఎల్పి రామయ్య, శ్రీదేవి, విజయలక్ష్మి, శారద, పద్మ, మణి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు సన్మానం

దేవరకొండ నీలగిరి వార్త

రాష్ట్రవ్యాప్తంగా పద్మశాలి సమాజం రాజకీయంగా బలోపేతం అవుతూ రాజ్యాధికారం వైపు అడుగులు పడుతున్నాయని శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ మెంబర్ దేవరకొండ మాజీ సర్పంచ్ పద్మశాలి నిత్య అన్నదానసత్రాల మార్గదర్శకులు కాశీనాథ్ చిలివేరు అన్నారు. శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయం ఆధ్వర్యంలో ఇటీవల నూతనంగా దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ గా నియమితులై పదవి బాధ్యతలు స్వీకరించిన పున్న శైలజ వెంకటేశ్వర్లు తో పాటు 13వ వార్డు కౌన్సిలర్ పులిజాల భవాని జ్ఞానేశ్వర్, 14వ వార్డు కౌన్సిలర్ గాజుల సావిత్రి మురళి లను కాశీనాథ్ చిలువేరు చేతుల మీదుగా దేవాలయ కమిటీ ఘన సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి సభాధ్యక్షులుగా వనం జగదీశ్వర్ వ్యవహరించగా చైర్పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనకు సహకరించిన పద్మశాలి సమాజానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఇకముందు కూడా తాను పద్మశాలి ఐక్యతకు బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు .ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ 20 సంవత్సరాల తర్వాత పద్మశాలి సమాజానికి దక్కిన అరుదైన గొప్ప అవకాశం అని అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర జిల్లా దేవరకొండ పట్టణ పద్మశాలి సంఘం నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ముకుందాపురం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఫిబ్రవరి 27



మునగాల : మండల పరిధిలోని ముకుందాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు తమదైన శైలిలో పాఠాలు బోధించారు. చిన్నారుల వివిధ వేషధారణలు ఆకట్టుకున్నాయి. ఈవేడుకలకు గ్రామసర్పంచ్ కొల్లాపూరి రాములమ్మ, ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మైనం శోభన్ బాబు, ముకుందాపురం పీహెచ్ సీ డాక్టర్ పూజముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తూరి బిక్షం, ఉపాధ్యాయులు శ్రీరాం నాగార్జున, పి.వీరస్వామి, జె వెంకటేశ్వర్లు, సీఆర్పీ కె.కోటేశ్వరరావు, ఎం.వెంకన్న, సిబ్బంది పి.రవి, అంగన్వాడీ టీచర్ రమణ, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

- ప్రముఖ సినీనటి నబ్బా నటేష్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

శుక్రవారం సాయంకాలం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖ నటి నబ్బా నటేష్ ఆలయానికి విచ్చేసిన నబ్బా నటేష్ కి ఆలయ ధర్మకర్త తొనుపు నూరి వీరన్న స్వాగతం పలికారు. పూజానంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహుక రించి ప్రసాదములు అందజేశారు.



# జిల్లా కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలిపిన బల్దియా అధికారులు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

హనుమకొండ జిల్లా కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం శుక్రవారం జీ డబ్ల్యూ ఎం సి ప్రధాన కార్యాలయానికి చేరుకున్న హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ ను కమిషనర్ ఛాంబర్ లో కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపిన వివిధ విభాగాలకు చెందిన అధికారులు ఈ సందర్భం గా కలెక్టర్ కు శు భాకాంక్షలు తెలిపిన వారిలో డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ఈ ఈ లు మహేందర్ మాధవి లత జే ఏ ఓ సరిత టి ఎం సి రమేష్ తో పాటు కమ్యూనిటీ ఆర్గనైజర్ లు తదితరులు ఉన్నారు.




# శ్రీ వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

- హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్ చాహత్ వాజ్పాయ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని శుక్రవారం ఉదయం హనుమకొండ జిల్లా నూతన కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన చాహత్ బాజ్పాయ్ సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ కి ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత, ప్రధానార్చకులు భద్రకాళి శేషు, ధర్మకర్త బింగి సతీష్లు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా గోశాలలో గోవులకు గ్రాసం పెట్టి, ఆదిశంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలో ప్రదక్షిణ చేసి ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ప్రధానార్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యవమున అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ రమేష్ రాథోడ్, తహశీల్దార్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో పాల్గొన్న

- వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అయుబ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వికారాబాద్ లో జరుగుతున్న తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శిక్షణ శిబిరంలో కాంగ్రెస్ పార్టీ నిర్మాణం పార్టీ యొక్క సిద్ధాంతం దళితులు గిరిజనులు, మైనార్టీ అల్పసంఖ్యాకుల వర్గాలు గురించి చర్చిస్తూ కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం పై తీసుకోవాల్సిన నిర్ణయాలపై ప్రసంగిస్తున్న వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్.



# ఖమ్మంలో అటల్ జీ శత జయంతి ఉత్సవాలు

- రేపు వాజ్పేయికి అక్షర నీరాజనం
- వెంకయ్య నాయుడు చేతుల మీదుగా కవితా సంకలనం ఆవిష్కరణవిలేకరుల సమావేశంలో దుద్దుకూరి

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి

ఫిబ్రవరి 27:

మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పాయ్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో ఆ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షులు దుద్దుకూరి వెంకటేశ్వర్లు చెప్పారు. శుక్రవారం స్థానిక ఉత్సవ కమిటీ జిల్లా కార్యాలయంలో కమిటీ ప్రధాన కార్యదర్శి మందడపు ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి యలమందుల మధులతో కలసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వాజ్పాయ్ స్మృతికి నివాళి అర్పిస్తూ శత జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలతో పాటు రెండు తెలుగు రాష్ట్రాలలోని కవులు కవయిత్రుల చేత కవుల కవయిత్రులతో కవితలను పద్య కవులతో పద్యాలను రాయించి వాజ్పాయ్ కి అక్షర నిరాజనంగా ఒక కవితా సంకలనం తీసుకొచ్చామన్నారు. అటల్జీ మహోన్నత వ్యక్తి అని ఆయన సిద్ధాంతాలు ఆదర్శాలు నేటి తరానికి స్ఫూర్తిని అందించాలని సమాజంలో విలువలతో కూడిన రాజకీయ అవసరాన్ని ప్రజలకు తెలియజేయడానికి ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేశామన్నారు. మార్చి 1వ తేదీ ఉదయం 10 గంటలకు స్థానిక ఎస్సార్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు హాజరవుతారని అన్నారు. ఆయన చేతుల మీదుగా అటల్జీకి అక్షర నిరాజనం కవితా సంకలనం ఆవిష్కరి స్తారని దుద్దుకూరి చెప్పారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగినేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు కామ సహాయం రఘురామరెడ్డి రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బిజెపి రాష్ట్ర అధ్యక్షులు నారపరాజు రామచంద్రరావు మాజీ రాజ్యసభ సభ్యులు గరికపాటి మోహన్రావు జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు బానోతు హుస్సేన్ నాయక్ బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్



రెడ్డి జాతీయ సమరసతా వేదిక కళావిభాగం కన్వీనర్ అప్పాల ప్రసాద్ ప్రముఖ కవి ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ఆచార్యులు కసిరెడ్డి వెంకటరెడ్డి బిజెపి రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు ఈ సభలో పాల్గొంటారన్నారు ఈ సభా కార్యక్రమానికి స్వాగత కమిటీ అధ్యక్షుడిగా కాటంనేని రమేష్ వ్యవహరిస్తారని అన్నారు ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి మందడపు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అజాతశత్రువు అయిన అటల్జీకి అంజలి ఘటించటానికి జాతీయవాదులు అటల్ బిహారీ వాజ్పేయి అభిమానులు ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున విచ్చేసి జయప్రదం చేయవల సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో కవులు కవయిత్రులను సన్మానించనున్నా మన్నారు ఈ కార్యక్రమాలతో పాటు ఘనమైన మన ఖమ్మం నృత్యరూపకాన్ని అటల్జీకి నివాళి గేయాన్ని వెంకయ్య నాయుడు ఆవిష్కరిస్తారన్నారు ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు ప్రజలు అభిమానులు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు ఈ సమావేశంలో శత జయంతి ఉత్సవ కమిటీ ఉపాధ్యక్షులు సుబ్బారెడ్డి వడ్లమూడి సురేష్ కోశాధికారి మల్లెంపాటి రమేష్ కార్యదర్శి యలగందుల మధు పోతుల చంద్రశేఖర్ తవిడ బోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యమంటే ఇళ్లు కూల్చడమేనా

- వామపక్షాల పోరాట ఫలితంగానే ఖమ్మంలో కాలనీల ఏర్పాటు!
- నిర్వాసితులకు తక్షణ సహాయం కింద రూ లక్ష ప్రకటించాలి
- ఇళ్లు కోల్పోయిన వారందరికీ న్యాయం చేయాలి
- విలేకర్ల సమావేశంలో వామపక్షపార్టీల నేతలు నున్నా,దండి, ఆవునూరి,గోకినేపల్లి

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి

ఫిబ్రవరి27:

ఇందిరమ్మ రాజ్యం అంటే కూలీ పనులు చేసుకుంటూ గూడు ఏర్పరుచుకున్న నిరుపేదల ఇళ్లను కూల్చి వారిని మెడ పట్టి గెంటి టివేయడమే ఇందిరమ్మ రాజ్యమా అని పలువురు వామపక్ష నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు..ఇళ్ళ కూల్చి వేత సంద ర్భంగా ఎటువంటి నోటీసులు లేకుండా వారి సామాన్లు కూడా తీసుకోనివ్వకుండా 2వేల మంది పోలీసులను, వందలాది మంది అధికారులను ఏర్పాటు చేసి తెల్లవారు జామునుంచే కూల్చి వేయడం గాజాపై ఇజ్రాయిల్ చేసిన దమన కాండను గుర్తు చేసిందన్నారు.ఖమ్మం నగరంలోని సిపిఐ ఎం కార్యాలయం సుందరయ్య భవన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు .ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని వెలుగుమట్ల ప్రాంతంలో గల భూదాన్ భూముల్లో గత 10 సంవత్సరాల క్రితం నుంచి నిరు పేదలు పట్టాలు పొంది 600మంది నివసిస్తు న్నారని తెలిపారు. వారి అందరి ఇళ్లు కూల్చి వేయడం వల్ల వారు రోడ్డున పడ్డారని,విద్యార్థులు ప్రస్తుతం జరుగుతున్న పరీక్షలను కూడా రాయ లేదన్నారు.2014నుంచి బడా బాబుల భూములను క్రమ బద్ధీకరణ చేస్తున్న ప్రభుత్వం పేదల ఇళ్లను ఎందుకు క్రమ బద్దీ కరించడం లేదని ధ్వజమెత్తారు. ఖమ్మం వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఆక్రమణలు చోటు చేసుకున్నాయనే అక్కడ వున్న నిరుపేదల ఇళ్లను కూల్చివేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వం వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు.మొత్తం 62 ఎకరాలలోని 32 ఎకరాలలో ఇళ్ళ ను కూల్చి 250 కోట్ల ఆస్తిని స్వాదీనం చేసుకొన్నామని గొప్పలు చెప్పుకుంటున్న వారు మిగతా స్థలం ఏమైనదో నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు.నిరు పేదలు ఆక్రమణ దారులు




కాదని,కూలీ పనులు చేసుకుని అప్పులు తెచ్చుకొని ఇళ్లు నిర్మించుకునే వారన్నారు.అటువంటి వారి ఇళ్లను కూల్చివేసి ప్రభుత్వ ఆస్తిని కాపాడమని అధికారులు చెప్పడం సిగ్గు చేటన్నారు.జిల్లా కలెక్టర్ ప్రజల అధికారా లేక రియల్ ఎస్టేట్ వ్యాపార అని ప్రశ్నించారు.ఆయన సంఘటన పై చెప్పిన వివరాల ను పరిశీలిస్తే ఆ భూమి నీ ప్రభుత్వం బడా బాబులకు కట్టబెట్టే యోచనలో ఉన్నట్లు అనుమానాలు తలెత్తుతున్నాయని ఆరోపించారు.జిల్లా యంత్రాంగం నిస్పక్ష పాతంగా వ్యవహరించి నిర్వాసితులకు న్యాయం చేయాలని ,ప్రభుత్వ నిర్వాహకం వల్ల నిర్వాసితులు సర్వస్వం కోల్పోయి తినడానికి తిండి కూడా దొరకక అల్లాడుతున్నారని,వారికి తక్షణ సాయం గా లక్షరూపాయలు అందించాలని, ఇళ్లు కోల్పోయిన ప్రతీ ఒక్కరికీ అదే స్థలంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా

పేదప్రజల ఇళ్లు నిర్మించి ఇస్తాం..మాది ఇందిరమ్మ రాజ్యం అంటూ ప్రగల్ బాలు పలికే జిల్లా మంత్రులు సంఘటన పై ఎందుకు మౌనంగా ఉన్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.మంత్రులు నిర్వాసితుల పక్షాన నిలిచి వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అప్పటి వరకు వారు ఎన్ని అడ్డంకులు సృష్టించినా,ఎటువంటి చర్యలు తీసుకున్నా నిర్వాసితులకు తాము అండగా ఉంటామని స్పష్టం చేశారు.ఈ విలేకర్ల సమావేశంలో ఆయా పార్టీల రాష్ట్ర,జిల్లా,నగర నాయకులు పాల్గొన్నారు.

# దిశలో 'బోదులబండ' ధ్వని

- సమస్యలపై గళమెత్తిన సర్పంచ్ నాగార్జున- పారిశుద్ధ్య కార్మికుల కొరతపై జిల్లా అధికారుల దృష్టికి..
- రూ. 7.5 కోట్ల రోడ్డు పనులపై ఎంపీ, కలెక్టర్‌కు విన్నపం - తొలి సమావేశంలోనే ప్రత్యేకత చాటుకున్న నూతన సభ్యుడు

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి

ఫిబ్రవరి 27:

జిల్లా అభివృద్ధి సమీక్షా వేదిక 'దిశ' సాక్షిగా ఒక గ్రామ సర్పంచ్ తనదైన ముద్ర వేశారు. నేలకొండపల్లి మండలం బోదులబండ సర్పంచ్, జిల్లా స్థాయి దిశా కమిటీ నూతన సభ్యుడు కట్టెకోల నాగార్జున శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాట పటిమను ప్రదర్శించారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, జిల్లా కలెక్టర్ సమక్షంలో జరిగిన ఈ భేటీలో గ్రామీణ సమస్యలను ఏకరువు పెట్టి అందరి ప్రశంసలు అందుకున్నారు.

## పల్లె పారిశుద్ధ్యంపై 'గళం'

గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సవాల్‌గా మారుతోందని, తగినంత మంది కార్మికులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని నాగార్జున బలంగా వినిపించారు. పల్లెలు ఆరోగ్యంగా ఉండాలంటే పారిశుద్ధ్య సిబ్బంది నియామకం తక్షణ అవసరమని ఆయన విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ఎంపీ, కలెక్టర్.. త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## రోడ్డు పూర్తి చేయండి!

బోదులబండ నుంచి పైనంపల్లి వరకు మంజూరైన రూ. 7.5 కోట్ల రోడ్డు నిర్మాణ పనుల జాప్యంపై ఆయన మాట్లాడారు. ప్రజల రవాణా సౌకర్యార్థం ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. సర్పంచ్ విన్నపానికి స్పందించిన జిల్లా యంత్రాంగం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత శాఖాధికారులను ఆదేశించింది.



## పొంగులేటి అభిమానిగా ప్రస్థానం మొదలై... దిశ కమిటీ సభ్యుడి వరకు

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డికి వీరాభిమానిగా, క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ దయాకర్ రెడ్డికి సన్నిహితుడిగా గుర్తింపు పొందిన కట్టెకోల నాగార్జున.. ఇటీవల పంచాయతీ ఎన్నికల్లో 1,505 ఓట్ల భారీ మెజారిటీతో గెలిచి రికార్డు సృష్టించారు. అతి తక్కువ కాలంలోనే జిల్లా స్థాయి కమిటీలో స్థానం సంపాదించి, తొలి సమావేశంలోనే తన వాగ్ధాటితో 'ప్రత్యేకం' అనిపించుకున్నారు. క్షేత్రస్థాయి సమస్యలను జిల్లా వేదికపైకి తీసుకెళ్లిన ఆయన తీరుపై సర్వత్రా అభినందనలు వ్యక్తమవుతున్నాయి.

# సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త




హనుమకొండ సమ్మయ్య నగర్ లో ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం డా. ఎస్. శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 7 రోజుల ప్రత్యేక శిబిరంలో భాగంగా 2వ రోజు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.సైబర్ క్రైమ్ విభాగానికి చెందిన ఎస్.ఐ. చరణ్, ఎస్.ఐ. శివ, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు విద్యార్థులు, సమ్మయ్య నగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు సైబర్ నేరాల స్వరూపం, వాటి ప్రభావం గురించి వివరించారు.ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్ కాల్స్, ఓటీపీ మోసాలు, సోషల్ మీడియా దుర్వినియోగం, బ్యాంక్ అకౌంట్ హ్యాకింగ్ వంటి ఘటనలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వ్యక్తిగత సమాచారాన్ని రహస్యంగా ఉంచుకోవడం, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకపోవడం, బలమైన పాస్‌వర్డ్లు వినియోగించడం, ఓటీపీని ఎవరితోనూ పంచుకోకపోవడం వంటి భద్రతా చర్యలను తెలియజేశారు.

# పివిఆర్ యూత్ ఆధ్వర్యంలో

**- పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామ్ కు హాజరయ్యే విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ**

**- ఫ్యాడ్లు పెన్నులు స్కేలు పంపిణీ**

**అన్నపురెడ్డిపల్లి, ఫిబ్రవరి 27, నీలగిరి వార్త:-**

అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హైస్కూల్ లో పివిఆర్ యూత్ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పర్స వెంకట్ పదవ తరగతి పబ్లిక్ ఎగ్జామ్స్ కు,హాజరయ్యే విద్యార్థులకు,ప్యాడ్ లు, పెన్నులు. స్కెల్స్,ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ నాయకులు పర్స వెంకట్, ప్రధానో పాధ్యాయులు, మండల అధికారులు, విద్యార్థులను ఉద్దేశించి చదువు యొక్క ప్రాముఖ్యత ను తెలుపుతూ విద్యార్థులకు దిశ నిర్దేశం చేశారు, అంతేకాకుండా క్లాస్ ఫస్ట్ వచ్చిన విద్యార్థికి పర్స వెంకట్ పదివేల రూపాయలు బహుమతి ప్రకటించి, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసారు,ఈ కార్యక్రమం లో. ఎం ఈ ఓ ఆనంద్ కుమార్, ఎంపీడీవో,మహాలక్ష్మి. సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ సింహారెడ్డి, జడ్.పి.హెచ్.ఎస్ హెడ్ మాస్టర్ అంగోతు వెంకటేశ్వరావు,బిసి వెల్ఫేర్ స్పెషల్ ఆఫీసర్ ఎస్.కె బురాన్,మాజీ సర్పంచ్ బోడ పద్మ, శివాలయం వైస్ చైర్మన్ గుజ్జా పూర్ణ,గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు చల్ల వెంకట్రావు, మండల కాంగ్రెస్ నాయకులు బొల్లికొండ సత్యం, పర్స రాము,ఇనప నూరి జమలయ్య,గుగులోత్ సాయి రామ్, లకావత్ రాజు,బాలసాని శ్రీను,చింతం నరసింహ రావు,చల్ల లక్ష్మణ్ రావు,



పోతుగంటి రాంబాబు, ఎం లాలు, భూక్యా నాగరాజు, సిద్దెల వెంకరేశ్వర్లు, బడుగు ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశ రాజధానిలో నిరసన జ్వాలలు

**- సత్యాగ్రహ దీక్షలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ**

**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా ఏఐ సమ్మిట్ సందర్భంగా యువజన కాంగ్రెస్ కాంగ్రెస్ ను దేశవ్యాప్తంగా దోషిగా చిత్రీకరించే ప్రయత్నంలో భాగంగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చీబ్ ను అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ ఢిల్లీ లోని యువజన కాంగ్రెస్ కార్యాలయంలో నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న నిరసన కార్యక్రమంలో నాలుగు రోజులుగా రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ పాల్గొన్నారు.




# నిర్మాణంలో ఉన్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను పరిశీలించిన

**- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డాక్టర్ ఎంపీ కడియం కావ్య.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగరంలో నిర్మాణంలో ఉన్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులను శుక్రవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలిసి పరిశీలించారు.అనంతరం ఆసుపత్రి అభివృద్ధి పనులపై ఎంజీఎం సూపరింటెండెంట్, ఎల్ టీ, ఆర్ బీ, విద్యుత్ శాఖ, జీడబ్ల్యూఎంసీ, ఫైర్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నిర్మాణ పురోగతిని అధికారులు ఎంపీ, కలెక్టర్ లకు వివరించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఆసుపత్రి నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని తెలిపారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రోగులకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించాలని సూచించారు.24 అంతస్తుల భవనంలోని వివిధ అంతస్తుల్లో జరుగుతున్న పనులను ఎంపీ, కలెక్టర్లు స్వయంగా పరిశీలించారు. ముఖ్యంగా ఎమర్జెన్సీ సేవలు, బెడ్లకు ఆక్సిజన్ లైన్లు, ఫైర్ సేఫ్టీ వ్యవస్థ, సెంట్రల్ ఏసీ, విద్యుత్ సరఫరా, నీటి పైప్‌లైన్ కనెక్షన్లు, క్యాన్సర్ విభాగానికి రేడియేషన్ థెరపీ బంకర్లు, ఓపీ, ఐపీ విభాగాలు, ఆపరేషన్ థియేటర్లు తదితర పనులను పరిశీలించారు.



ఉత్తర తెలంగాణ ప్రజలకు హైదరాబాద్ స్థాయి వైద్య సేవలు వరంగల్‌లోనే అందించాలనే లక్ష్యంతో ఈ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం కొనసాగుతోందని, త్వరలోనే వైద్య సేవలు ప్రారంభం కానున్నాయని ఎంపీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంజీఎం సూపరింటెండెంట్ హరీష్ చంద్ర రెడ్డి, ఆర్ ఎం ఓ డాక్టర్ రఘునాధస్వామి, డాక్టర్ మధుకర్ యాదవ్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎస్.ఎస్.సి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, కిట్ పంపిణీ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ నగరంలోని శివనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థినీ విద్యార్థులకు వాసవిక్లబ్ వరంగల్ సెంట్రల్ ఇంచార్జి ప్రెసిడెంట్ దివ్వెల పూర్ణచందర్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్స్, కిట్ పంపిణీ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం జోన్ చైర్మన్ కుమారస్వామి ఫ్రెండ్లీ విజిట్ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో 65 మంది విద్యార్థులకు ప్యాడ్, పెన్నులు, పెన్సిళ్ళు, ఎరేజర్, షార్ప్ నర్లు పంపిణీ చేశారు. అంతకుముందు పాఠశాలలో 8,9,10 తరగతి చదువుతున్న 125 మంది విద్యార్థిని విద్యార్థులకు శరత్ మాక్స్ విజన్ ఐ ఆసుపత్రి వారి సౌజన్యంతో ఉచిత నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్.సి అనంతుల కుమారస్వామి, సెంట్రల్ క్లబ్ ఇంచార్జి ప్రెసిడెంట్ దివ్వెల పూర్ణచందర్, కోశాధికారి కల్వ రాజ్ కుమార్, హెడ్ మాస్టర్ నరేంద్రస్వామి, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, దేవరాజు, అంజయ్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




# ఆర్ట్స్ కళాశాలలో జాబ్ వేళా కార్యక్రమం

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని ఉద్యోగి కల్పన కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం జాబ్ మేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ జాబ్ మేళాలో ప్రముఖ ప్రైవేట్ సంస్థ టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ పాల్గొని అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించింది.ఈ సందర్భంగా వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు 25 మంది విద్యార్థులు ఇంటర్వ్యూకు హాజరై తమ ప్రతిభను ప్రదర్శించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శంకర్ జ్యోతి మాట్లాడుతూ, ఇటువంటి జాబ్ మేళాలు విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడతాయని, ఉద్యోగ అవకాశాలపై అవగాహన పెంపొందిస్తాయని తెలిపారు.కార్యక్రమంలో కళాశాల ఉద్యోగి కల్పన కేంద్రం డైరెక్టర్ డాక్టర్ జితేందర్, కంపెనీ ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# ఆర్ట్స్ కళాశాలలో సంతు సేవాలాల్ జయంతి వేడుక

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సంతు సేవాలాల్ 287వ జయంతి వేడుకలను బంజారా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గౌరవ అతిథిగా ఏ ఆర్ శ్రీలత పాల్గొన్నారు. సభకు కళాశాల ఎన్జీవో నాయకుడు భూక్య రాజు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ సంతు సేవాలాల్ సమసమాజ స్థాపన కోసం కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.డాక్టర్ శేషు, డాక్టర్ మంద శ్రీనివాస్, డాక్టర్ చందులాల్, డాక్టర్ రాజేందర్, డాక్టర్ రమేష్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ రాజేష్ తమ ప్రసంగాలలో సేవాలాల్ ఆశయాలను స్మరించుకున్నారు. అధ్యక్ష ప్రసంగంలో భూక్య రాజు విద్యార్థులు సేవా స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.జయంతి సందర్భంగా నిర్వహించిన క్రీడా పోటీలలో విజేతలకు ప్రిన్సిపల్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని సేవాలాల్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.




# శ్రీ బాల నగర వెంకటేశ్వర దేవాలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా

**- శుక్రవారం గరుడ వాహన సేవ, గజ వాహన సేవ, ఎదుర్కొల్లు, శ్రీమద్ భగవద్గీత సామూహిక పారాయణ.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ బాలానగర వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో శుక్రవారం బ్రహ్మోత్సవ వేడుకలు ఉదయం 6-00 గంటలకు సుప్రభాతం 7-00 గంటలకు ఆరాధన నిత్య పూజ, 8-00 గంటల నుంచి నిత్య మూల మంత్ర హవనం 9-00 స్వామి వారి గరుడ వాహన సేవ అమ్మవారు గజ వాహనసేవ 11-00 గంటల కు ఎదుర్కోలు వ్యాఖ్యానం శ్రీమాన్ సముద్రాల శఠకోపా చార్యులు,శ్రీమాన్ ఓలేటి రవికుమారా చార్యులు, హైదరాబాద్ గార్లచే 12-30 తీర్థ ప్రసాద గోష్టి అన్న ప్రసాద వితరణ సాయంత్రం 4-00 గంటల నుండి 6-00 గంటల వరకు శ్రీమద్ భగవద్గీత సామూహిక పారాయణం 7-00 గంటలకు శ్రీ శ్రీనివాస కల్యాణం 9-30 తీర్థం ప్రసాద వితరణ శుక్రవారం ఉదయం నుంచి కళ్యాణం వరకు భక్తులు సేవాసమితి సభ్యులు పాల్గొని స్వామి వారి దర్శనం చేసుకుని కళ్యాణం వీక్షించి తీర్థ, ప్రసాదాలు అన్నప్రసాదం స్వీకరించార ని ఆలయ ఈఓ ఏలపాటి రత్నాకర్ రెడ్డి చైర్మన్ పరాశరం శ్రీనివాస చార్యులు తెలిపారు.





# ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న

**- ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శుక్రవారం ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేసి,లబ్ధిదారులకు స్వీట్ తినిపించి, శాలువాతో సన్మానించి,కుటుంబ సభ్యులతో ఆనందాన్ని పంచుకున్నారు.పేదల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు.



# హనుమకొండ జిల్లా కలెక్టర్ గా బాధితులు చేపట్టిన చాహత్ బాజ్ పాయ్ కీ

**- శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి నాయకుడు గందే నవీన్ కుమార్.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

హనుమకొండ జిల్లా కలెక్టర్ గా చాహత్ బాజ్ పాయ్ బాధ్యతలు చేపట్టి నందుకు వారిని వరంగల్ బిజెపి నాయకులు గందే నవీన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ట్రాన్స్‌ఫార్మర్ల దొంగల అంతరాష్ట్ర ముఠా అరెస్ట్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

తెలంగాణ వ్యాప్తంగా సుమారు 50కి పైగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ధ్వంసం చేసి కాపర్ కాయిల్స్‌ను అపహరిస్తున్న అంతరాష్ట్ర ముఠాను మద్నూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు డీఎస్పీ విఠల్ రెడ్డి పర్యవేక్షణలో బిచ్కుంద సీఐ రవికుమార్, మద్నూర్ ఎస్సై మోహన్ రెడ్డి ప్రత్యేక బృందాలు ఈ ముఠాను పట్టుకున్నాయి. అంతరాష్ట్ర దొంగలు ముఠాను మీడియా ముందు ప్రవేశపెట్టారు.. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఈ నెల 8న పెద్ద ఎక్లార సమీపంలో ట్రాన్స్‌ఫార్మర్ ధ్వంసంపై జిపిఓ మన్నే సంతోష్ ఇచ్చిన ఫిర్యాదుతో దర్యాప్తు ప్రారంభమైందన్నారు. విచారణలో జుక్కల్‌కు చెందిన సుభాష్, కరీంలు పగటిపూట రెక్కీ నిర్వహించి, మహారాష్ట్రకు చెందిన అర్జున్, సురేఖ, సునీల్ వంటి దొంగలకు సమాచారం ఇచ్చేవారు. వీరంతా గతంలో నిజామాబాద్ జైలులో పరిచయమై ముఠాగా ఏర్పడ్డారు. నిందితులు ఔరంగాబాద్ నుండి మారణాయుధాలు, వాహనాలతో వచ్చి మద్నూర్, జుక్కల్, బిచ్కుంద, పిట్లం ప్రాంతాల్లో అర్ధరాత్రి వేళల్లో ట్రాన్స్‌ఫార్మర్లను పగులగొట్టి కాపర్ కాయిల్స్‌ను ఎత్తుకెళ్లేవారు. దీనివల్ల రైతులకు తీవ్ర విద్యుత్ అంతరాయం కలిగి నష్టం వాటిల్లింది. నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న సొత్తు నగదు రూ.30,000, బంగారం 1 తులం, వాహనాలు 2 కార్లు, 1 తుఫాన్ వాహనం, 3 బైక్‌లు. 2 కత్తులు, కాపర్ కాయిల్ బెండర్ స్వాధీనం చేసుకుని నేరస్తులను రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.



# కామారెడ్డి రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలు అద్భుతం

- గవర్నర్ రాంప్రసాద్...

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రోటరీ ఇంటర్నేషనల్ జిల్లా 3150 గవర్నర్ రాంప్రసాద్ నేడు రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డిని అధికారికంగా సందర్శించారు. ఈ సందర్భంగా క్లబ్ ఆధ్వర్యంలో విద్య మరియు వైద్య రంగాలకు సంబంధించి పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు.దోమకొండ జడ్పీహెచ్ఎస్: పాఠశాల అవసరాల నిమిత్తం రూ. 20,000 విలువైన బీరువా డిస్కులను గవర్నర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ విరాళం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి: వైద్యులు మరియు స్టాఫ్ నర్సుల కోసం ఆపరేషన్ థియేటర్లో వినియోగించే రూ. 25,000 విలువైన డ్రెస్సులు మరియు గౌన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. "వైద్యము మరియు విద్య అనే రెండు అంశాల మీద రోటరీ ఎప్పుడూ ప్రత్యేక దృష్టి సారిస్తుందని" తెలిపారు.పల్వంచ జడ్పీహెచ్ఎస్: పదో తరగతి విద్యార్థులకు పరీక్షల దృష్ట్యా ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులను పంపిణీ చేసి, విద్యార్థులకు 'ఆల్ ది బెస్ట్' చెప్పారు.ముఖ్య అతిథుల ప్రసంగం:రోటరీ క్లబ్ కామారెడ్డి సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుంటుందని గవర్నర్ రాంప్రసాద్ ఈ సందర్భంగా కొనియాడారు. సమాజ సేవలో సభ్యులందరూ ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ ఎం. జయపాల్ రెడ్డి, రోటరీ క్లబ్ కామారెడ్డి అధ్యక్షులు వై. శంకర్, సెక్రెటరీ కృష్ణా హరి, సభ్యులు రమణ, సుభాష్ చంద్, సుధాకర్, ధనుంజయ్, సత్యం, కాశీనాథం, జగన్నాథం, చంద్రశేఖర్ మరియు ఇతరులు పాల్గొన్నారు.



# మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర ప్రభుత్వ విప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డిని హైదరాబాద్ లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని కలికోట సూరమ్మ రిజర్వాయర్ పనులపై మంత్రిగారితో చర్చించడం జరిగింది.ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని నారాయణపూర్ నుండి వేములవాడ నియోజకవర్గంలోని పాజుల్ నగర్ మీదిగా రుద్రంగి వరకు అన్ని చెరువులు నింపడం కొరకు రెండవ మోటార్ ప్రారంభించాలని మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరడం జరిగింది దీనిపై వెంటనే స్పందించిన మంత్రివర్యులు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.



# సనుగుల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా ఆజాద్ చంద్రశేఖర్ వర్ధంతి

- ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాలలో చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతిని నిర్వహించారు వారి చిత్రపటానికి పూల మాళలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మాట్లాడుతూ అజాద్ అసలు పేరు చంద్రశేఖర్ సీతారాం తివారీ వారు 23 జూలై 1906లో భబ్రా అనగా ప్రస్తుతం మధ్యప్రదేశ్ లో జన్మించాడు ఆజాద్ చంద్రశేఖర్ భారత స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత ప్రసిద్ధ, ధైర్యవంతుడైన విప్లవ నాయకులలో ఒకరు చిన్నప్పుడే బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా నిరంకుశ సమరయోధుడిగా నిలిచిన ఆయన యువతలో విప్లవ భావనలను పునరుద్ధరించాడు ఆజాద్ 15వ ఏట జరిగిన మహాత్మా గాంధీ నిర్వహించిన నాన్-కోఆపరేషన్ ఉద్యమంలో పాల్గొంటూ స్వాతంత్ర్య సమరంలో అడుగుపెట్టారు అరెస్టైన తర్వాత బ్రిటిష్ అధికారుల ముందుగానే తన పేరును ఆజాద్ అని స్వచ్ఛందంగా ప్రకటించాడు దీని ద్వారా ఆయన తన బ్రిటీష్ ప్రభుత్వం పట్ల తన వ్యతిరేకతను స్పష్టం చేసుకున్నారు హిందుస్తాన్ రిపబ్లిక్ కమిటీ అసోసియేషన్ లో ప్రధాన సభ్యుడుగా చేరి దేశభక్తులుగా యువకులను మలచుతారు భగత్ సింగ్, రాజ్ గురు మరియు సుఖ్ దేవ్ వంటి సహధర్మయోధులతో కలిసి బ్రిటిష్ అధికారుల పై ప్రయోగించిన చర్యలు ఆయన వీర్యపూరిత భావనను ప్రతిఫలి స్తాయి 27 ఫిబ్రవరి 1931 న అల్లాహాబాద్ లోని అల్‌ఫ్రెడ్ పార్క్‌లో ఉన్నపుడు పోలీసులు ఆయనను ఆవరించి బ్రిటిష్ పోలీసుల ఎదుట నిలబడి,



స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటంలో చివరి శ్వాస వరకు ఎదురుదాడి చేశాడు స్వేచ్ఛను తనకు అత్యంత ప్రాధాన్యంగా భావించి, తన జీవితాన్ని బలిదానమిచ్చిన మహావీరుడిగా ఆయన జ్ఞాపకాల్లో నిలి చాడు ఆజాద్ చంద్రశేఖర్ భారతదేశంలో యువతకు ధైర్యం, సమరసంకల్పం మరియు తన హక్కుల కోసం నిలబడి పోరాటం చేసే బలాన్ని స్ఫూర్తిగా అంది ంచిన ప్రతీకగా చిరస్థాయిగా గుర్తింపు పొందారు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, న్యాతరి నాగమణి, చింతల హరిష్మ, ఎగోళం మాధవి, యాస నవ్య విద్యార్థులు ఉన్నారు.

# బాధ్యతగా వ్యవహరించి రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం

- డ్రైవర్లు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలి.
- అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా వాహనాల డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం.
- మద్యం సేవించి డ్రైవింగ్, ఓవర్ లోడింగ్, ఓవర్ స్పీడ్, ర్యాష్ డ్రైవింగ్,సెల్ ఫోన్ కు పాల్పడితే కఠిన చర్యలు.
- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా చేపట్టిన "అరైవ్ ఆలైవ్" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున ఎల్లారెడ్డిపేట పోలీస్ వారి ఆధ్వర్యంలో అశ్విని హాస్పిటల్స్ సహకారంతో మండల పరిధిలోని వివిధ వాహనాల డ్రైవర్ల కోసం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.ఈవైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే హాజరై శిబిరాన్ని ప్రారంభించి,అవసరమైన డ్రైవర్లకు ఉచిత కళ్లద్దాలు,మందులు అందజేశారు.

**ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూడ**

డ్రైవర్ల భద్రతే ప్రజల భద్రతని,ప్రతి ఒక్కరూ బాధ్యతతో వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని,ప్రతి వాహనాదారుడు సామాజిక బాధ్యతగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు పాటించాలన్నారు.దీర్ఘకాలం వాహనాలు నడిపే డ్రైవర్లు కంటి చూపు సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.స్పష్టమైన చూపు లేకపోవడం కూడా రోడ్డు ప్రమాదాలకు కారణమ వుతుందని తెలిపారు వాహనం నడిపేట ప్పుడు ట్రాఫిక్ మరియు రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని,ద్విచక్ర వాహనం నడిపే సందర్భాల్లో తప్పక హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్, ర్యాష్ డ్రైవింగ్,సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు దూర ప్రయాణాలు చేసే డ్రైవర్లు అలసటగా ఉన్నప్పుడు వాహనాన్ని పక్కన ఆపి విశ్రాంతి తీసుకోవాలని, ప్రతి మూడు నెలలకొకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్ని మండల కేంద్రాల్లో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు ఈసందర్భంగా ఎస్పీ అశ్విని హాస్పిటల్ యాజమాన్యానికి డాక్టర్ అభినెయ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈకార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ లు రాహుల్ రెడ్డి, లక్ష్మణ్, సిబ్బంది వాహనాల డ్రైవర్లు పాల్గొన్నారు.



# ముస్లిం సోదరులతో ఐక్యతకు ప్రతీకగా ఇఫ్తర్ విందు

- కాంగ్రెస్ నాయకురాలు అర్చన నరేష్..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల మధ్య స్నేహ సంబంధాలు మెరుగై పరమత సహనం ఏర్పడుతుందని వేముల పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు సరిపెల్లి అర్చన- నరేష్ పేర్కొన్నారు.వారి ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని విద్యానగర్ లోని మొయిన్ మసీదులో పవిత్ర రంజాన్ ఉపవాసాలు ఆచరిస్తున్న ముస్లింలకు శుక్రవారం రాత్రి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్ లు పాల్గొని ప్రత్యేక ప్రార్థన (దువ)లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్లాహ్ దయ అందరిపై ఉండాలని ప్రార్థన చేసినట్లు వారు తెలిపారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం సహోదరులు కఠోర ఉపవాసాలతో పాటు భక్తిశ్రద్ధలతో ఉండటం విశేషమన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ కార్యక్రమంలో తాము పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అలాగే మార్చి 21న జరిగే రంజాన్ పండుగను ముస్లింలు కుటుంబ సభ్యుల ఆనందోత్సాహాల



నడుమ ఘనంగా జరుపుకోవాలని కోరారు. వారందరికీ ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్ లకు సాయిని దేవయ్యకు మైనార్టీ నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, మౌలాలు, ముస్లింలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సరస్వతి శిశు మందిర్ భూమి పూజ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల పునః నిర్మాణంలో భాగంగా శంకుస్థాపన, భూమి పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థి పరిషత్, ప్రబంధకారిణి, ఆచార్య బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహశీల్దార్ పి.సతీష్ కుమార్ శర్మ, సరస్వతి విద్యాపీఠం నుండి పతకమూరి శ్రీనివాసరావు, రావుల సూర్యనారాయణ, రాజారెడ్డి పాల్గొన్నారు. అర్చకులు అనంతచార్యులు, నరసింహ చార్యులు, కృష్ణ చైతన్యలు వేద మంత్రాల నడుమ భూమి పూజ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారి, సామాజిక సేవకులు సిరిపురం శ్రీధర్ లహరిక దంపతులు పూజలో పాల్గొన్నారు. విలువలు క్రమశిక్షణతో కూడిన విద్యకు ప్రతిక శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల అని అందరికి విద్య అందించాలని పాఠశాల పునర్ వైభవాన్ని తీసుకు రావడమే ముఖ్య ఉద్దేశమని అన్నారు. ప్రతి ఒక్క పూర్వ విద్యార్థితో పాటు సమాజ శ్రేయస్సు కోరుకునే ప్రతి ఒక్కరు ఈ యజ్ఞంలో భాగస్వామ్యులు కావాలని పిలుపునిచ్చారు. సంస్కృతికి, సమాజ శ్రేయస్సుకు నిలువుటద్దంగా నిలిచే శిశు మందిరాలను నిర్మించుకోవాలనే ఆకాంక్షతో అందరు ముందుకు కధం తొక్కలని, ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యమై శ్రీ సరస్వతి శిశు మందిర్



పాఠశాలను నిర్మించుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు ఇలాంటి మహోత్తర కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని సహాయ సహకారాలను అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దహేగాం గోవిందరావు, డాక్టర్ విష్ణువర్ధన్ రావు, పొడిపాక విద్యాసాగర్, బిజెపి నాయకులు అందుగుల శ్రీనివాస్, ఉదారి చంద్రమోహన్ గౌడ్, మందమర్రి వ్యాపార సంఘం అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్, వ్యాపారవేత్తలు సిరిపురం శ్రీనివాస్, బత్తుల సతీష్, గడ్డం అనిల్, దొంతుల సారయ్య, గుండం అశోక్, సూరం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# వేలంలో సింగరేణి సంస్థ పాల్గొనాలని ప్రతినిధుల సూచన

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

బొగ్గు అన్వేషణలో 130 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ఉన్న సింగరేణి సంస్థకు బొగ్గు పొరలలో ఉన్న మిథేన్ గ్యాస్ వనరుల అన్వేషణకు అవకాశం వచ్చిందని శుక్రవారం ప్రకటన ద్వారా తెలిపారు. కేంద్ర పెట్రోలియం మరియు సహజ వనరుల మంత్రిత్వ శాఖ సింగరేణి ప్రాంతంలో గుర్తించిన మూడు ప్రధాన బ్లాక్ ల అన్వేషణలో పాల్గొనాలని మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం సాయంత్రం సింగరేణి భవన్ లో సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతిని కలిసి కోరారు. దేశ వ్యాప్తంగా ఈ వాయువును ఉత్పత్తి చేయడానికి పలు రాష్ట్రాల్లో బ్లాక్ లను గుర్తించారని, దీనిలో ప్రాణహిత గోదావరిలోయ ప్రాంతం కూడా ఉందని, దీనికి సంబంధించి ముందుగా అన్వేషణ జరపడానికి త్వరలో కేంద్ర పెట్రోలియం శాఖ వేలం నిర్వహించబోతోందని పేర్కొన్నారు. సింగరేణి ప్రాంతంలోని ఆరు జిల్లాల్లో మూడు ప్రధాన బ్లాక్ లను గుర్తించినట్లు మంచిర్యాల, పెద్దపల్లి, కొమరం భీమ్, ఒక బ్లాక్ గా (5 బిలియన్ క్యూబిక్ మీటర్ల వనరులు), భద్రాద్రి కొత్తగూడెంలో ఒక బ్లాక్ (2 బిలియన్ క్యూబిక్ మీటర్ల), భద్రాద్రి కొత్తగూడెం, ములుగు కలిపి ఒక బ్లాక్గా (12 బిలియన్ క్యూబిక్ మీటర్ల) ఉన్నట్లు తెలిపారు. ఈ బ్లాక్ లను అన్వేషణ జరపడానికి సింగరేణి సంస్థ త్వరలో జరిగే వేలంలో పాల్గొనాల్సిందిగా కోరారు. ఈ మూడు బ్లాక్ లలో దాదాపు 19 బిలియన్ క్యూబిక్ మీటర్ల మిథేన్ గ్యాస్ వనరుల లభ్యత ఉన్నట్లు ప్రాథమిక అంచన ఉన్నట్లు తెలిపారు. వికసిత్ భారత్ - 2047లో భాగంగా చమురు, ఇంధన రంగాలను స్వయం సమృద్ధిని సాధించడంలో ఇది ఒక అంతర్భాగ నిర్ణయంగా పేర్కొన్నారు. ఈ ప్రతిపాదన పై కూలంకశంగా చర్చించి నిర్ణయం తీసుకుంటామని సీ.ఎండీ డాక్టర్ బుద్ధప్రకాశ్ జ్యోతి పేర్కొన్నారు. ఈ సమావేశంలో పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ అడిషనల్ డైరెక్టర్ జనరల్ సచివ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# జిఎం రాధాకృష్ణ సమీక్ష సమావేశం

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ అధ్యక్షతన శుక్రవారం గుర్తింపు సంఘం ఏ.ఐ.టి.యు.సి యూనియన్ నాయకులతో 15వ స్ట్రక్చర్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా జి.ఎం ఎన్.రాధాకృష్ణ గుర్తింపు సంఘం నాయకులతో మాట్లాడుతూ సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకతలో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనదని సింగరేణి సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకత లోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంది అని తెలిపారు. గడిచిన సమావేశంలో జరిగిన పనుల యొక్క పురోగతి గురించి చర్చించారు. గుర్తింపు సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకు ఏవిధముగా ఉత్పత్తి లక్ష్య సాధనలో యూనియన్ నాయకులు సహకరించిన మాదిరిగా మునుముందు అదేవిధంగా సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం జి.ఎల్. ప్రసాద్, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, డీజీఎం పర్సనల్ అశోక్, కె.కె గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, ఏరియా ఇంజనీర్ ఇ & ఇ బాలాజీ భగవతి జ, డీ.జీఎం ఐ.ఈ.డి కిరణ్ కుమార్, ఏరియా స్టోర్స్ డీ.జీ.ఎం ఈ అండ్ ఎం.సురేష్, డి.జీ.ఏం వర్క్ షాప్ ఈ అండ్ ఏం దూప్ సింగ్, సివిల్ ఎస్.ఇ శ్రీధర్, మందమర్రి ఏరియా క్వాలిటీ మేనేజర్ ప్రదీప్, డి.వై.పి.ఎం సందీప్, వైస్ ప్రెసిడెంట్ భీమనాథుని సుదర్శనం, సీనియర్ నాయకులు కంది శ్రీనివాస్, ఏఐటీయూసీ స్ట్రక్చర్ కమిటీ మెంబర్ సి.వి. రమణ, సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



# వేములవాడ లాడ్జిలో మహిళ నగలు, నగదుతో ప్రియుడు పరార్

- సోషల్ మీడియా ముసుగులో ఘరానా మోసం
- వేములవాడలో బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు..
- నిబంధనలు పాటించని లాడ్జి యజమానిపై కూడా పోలీసుల చర్యలు
- ఇన్స్టాగ్రామ్ ప్రేమ పేరుతో నిలువు దోపిడీ.. లాడ్జి నిర్వాహకులకు వేములవాడ పట్టణ సీఐ కీలక ఆదేశాలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సోషల్ మీడియా పరిచయాలు ప్రాణాల మీదకు ఆస్తుల మీదకు తెస్తాయని చెప్పడానికి వేములవాడలో జరిగిన ఈ ఘటనే నిదర్శనం. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణానికి చెందిన ఒక మహిళకు విజయవాడకు చెందిన వంశీ అనే వ్యక్తి ఇన్స్టాగ్రామ్ ద్వారా పరిచయమయ్యాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మబలికిన వంశీ, సదరు మహిళను వేములవాడకు రప్పించాడు. ఇద్దరూ కలిసి స్థానిక మహేశ్వరి పరమేశ్వర లాడ్జిలో గది అద్దెకు తీసుకున్నారు. అయితే బాధితురాలు బాత్రూమ్ కి వెళ్లిన సమయాన్ని అదనుగా చూసుకున్న వంశీ, ఆమె బ్యాగులో ఉన్న మూడు తులాల బంగారు గొలుసుతో పాటు పది వేల రూపాయల నగదును దొంగిలించి అక్కడి నుండి పరారయ్యాడు. మోసపోయానని గ్రహించిన బాధితురాలు వేములవాడ టౌన్ పోలీసులను ఆశ్రయించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. బాధితురాల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతోంది దర్యాప్తులో భాగంగా లాడ్జ్ నిర్వాహకులు గది ఇచ్చే సమయంలో అతిథుల నుండి సరైన ఆధార్ కార్డు లేదా ఇతర గుర్తింపు పత్రాలు తీసుకోకపోవడం, అలాగే రిజిస్టర్ సక్రమంగా నిర్వహించకపోవడం గమనించబడినది. అందువల్ల లాడ్జ్ యజమానిపై కూడా .కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ సీఐ అన్ని లాడ్జ్ మరియు గెస్ట్ హౌస్ నిర్వాహకులకు గది ఇవ్వడానికి ముందు తప్పనిసరిగా నిబంధనలు పాటించి రూములు కిరాయికి ఇవ్వాలి అనుమానాస్పద వ్యక్తుల గురించి వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి లాడ్జ్ నిర్వాహకులు సీసీ కెమెరాలు మెయింటైన్ చేయాలి లేని సమయంలో లాడ్జి నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని పోలీసులు తెలిపారు.




# విద్యా కమిషన్లో విద్యావేత్తలేరీ ?

- విద్యావేత్తలే లేని కమిటీ నివేదికతో సాధించేదేమిటి - బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

**హైదారాబాద్,ఫిబ్రవరి27 నీలగిరి వార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యా కమిషన్లో అనుభవమున్న విద్యావేత్తలు లేరని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. తెలంగాణ విద్యా కమిషన్లో స్కూల్ పిల్లలకు గానీ, కాలేజీ లేదా యూనివర్సిటీ స్థాయిలో బేసిక్ పాఠాలు చెప్పిన అనుభవం ఉన్న విద్యావేత్త ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు. కమిషన్ ఇచ్చిన నివేదికపై హరీష్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. అసలు విద్యావేత్తలే లేని కమిటీని వేసి, వారితో విద్యా విధానంపై నివేదిక ఇప్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరును ఆయన తీవ్రంగా ఖండించారు. విద్యా కమిషన్లో అసలైన విద్యావేత్తలు ఎక్కడ అని ప్రశ్నించారు. జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ బ్యాక్ గ్రౌండ్ ఉన్న ఇద్దరు ప్రొఫెసర్లు మినహా, ఎడ్యుకేషన్ లో పీహెచ్డీ చేసిన వాళ్లు కానీ, స్కూల్ సిలబస్ తయారీలో, కోర్ సైన్స్ సబ్జెక్టుల్లో పట్టున్న వాళ్లు కానీ ఈ కమిటీలో ఒక్కరైనా లేరని పేర్కొన్నారు. ఈ కమిటీ ఛైర్మన్ ఒక రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అని పైగా ఆయనొక ఇంజనీర్ అని అన్నారు. ఆఫీసులు నడపడం వేరు. చదువులు చెప్పడం వేరు. పరిపాలనలో అనుభవం ఉన్నంత మాత్రాన. పిల్లల సైకాలజీ, పాఠాలు చెప్పే పద్ధతుల మీద పూర్తి అవగాహన ఉన్నట్టా. తెలంగాణ విద్యా భవిష్యత్తును మార్చేంత అర్హత, నైపుణ్యం ఈ కమిటీకి ఉందని మీరు నిజంగానే నమ్ముతున్నారా అంటూ ప్రశ్నించారు. లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే అత్యంత కీలకమైన విద్యా కమిషన్లో విద్యావేత్తలు, అనుభవం ఉన్న టీచర్లు, పిల్లల మనస్తత్వం తెలిసిన చైల్డ్ సైకాలజిస్టులు, సబ్జెక్ట్ నిపుణులు లేకుండానే రాష్ట్రానికి ఏకంగా ఒక కొత్త విద్యా విధానాన్ని తయారు చేయొచ్చనే గొప్ప ఆలోచన మీకే దక్కుతుందని పేర్కొన్నారు.సిలబస్ ఎలా ఉండాలి, బోధనా పద్ధతులు ఎలా ఉండాలి అనేది గ్రౌండ్ లెవెల్లో పాఠాలు చెబుతున్న సబ్జెక్ట్ ఎక్స్పర్ట్స్ కు తెలుస్తుంది కానీ.. అసలు ఆ సంబంధమే లేని అధికారులకు, వేరే రంగాల వారికి ఎలా తెలుస్తుందని నిలదీశారు. విద్యావ్యవస్థ మీద కనీస అవగాహన లేకుండా, అర్హత లేని వారితో ప్రయోగాలు చేయడం అంటే తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటమేనని అన్నారు. విద్యాశాఖను ముఖ్యమంత్రి ఎంత నిర్లక్ష్యంగా గాలికి వదిలేశారో చెప్పడానికి ఈ కమిటీ ఏర్పాటే ఒక ఉదాహరణ అని విమర్శించారు. కొత్త విద్యా విధానం విషయంలో తెలంగాణలోని విద్యార్థులు, తల్లిదండ్రులు, టీచర్లు పారదర్శకతను కోరుకుంటున్నారని తెలిపారు. గడిచిన రెండేండ్లుగా విద్యాశాఖను గాలికి వదిలేసి, సబ్జెక్ట్ తెలిసిన విద్యావేత్తలకు ఈ బాధ్యత అప్పగించకుండా, సంబంధం లేని వారితో కమిటీ వేసి కాలయాపన చేసి ఏం సాధించినట్లని ఆరోపించారు.

## శుక్రవారం ఏకాదశి సందర్భంగా పట్టణంలోని మహాలక్ష్మి అమ్మవారికి ఒడిబియ్యం సమర్పణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో శుక్రవారం ఏకాదశి సందర్భంగా వేములవాడ పట్టణంలోని మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో పట్టణానికి చెందిన బుక్క కుల మహిళలు సుమారు 70 మంది లోక కళ్యాణార్థం అందరూ సంతోషంగా జీవించాలని మహాలక్ష్మి అమ్మవారికి పసుపు, కుంకుమ, ఫలహారాలు, పండ్లు, చీరే, సారే, ఒడిబియ్యం సమర్పించడం జరిగింది. ముందుగా బుక్క కుల మహిళలు వేములవాడ మొదటి బైపాస్ రోడ్డు నుండి మహాలక్ష్మి అమ్మవారి ఆలయం వరకు కోలాటాలతో నగర సంకీర్తన చేసిన పిదప అమ్మవారికి పసుపు, కుంకుమ, చీరే, సారే, ఒడిబియ్యం సమర్పించడం జరిగింది. తదనంతరం మహిళలు అమ్మవారి అష్టోత్తర నామాలను 108 సార్లు జపించిన తర్వాత బుక్క కుల మహిళలు ఒకరికి ఒకరు పసుపు బొట్టు చెల్లించి, నూతన వస్త్రాలను వాయినంగా ఇచ్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి బుక్క కుల మహిళలు వేములవాడ, సిరిసిల్ల, కరీంనగర్ తదితర పట్టణాలకు చెందిన దేవరకొండ అరుణకుమారి, బండి శైలజ, బండి వనిత, దేవరకొండ విద్య, కామారపు అనంతలక్ష్మి, కామారపు చంద్రిక, కామారపు సత్యలక్ష్మి, చింతల భాగ్యలక్ష్మి, చింతల విజయ, చింతల స్వరూప, దేవరకొండ జయశ్రీ, కామారపు వాణి, కామారపు మౌనిక, కామారపు శైలజ, దేవరకొండ వాసు తదితర 70 మంది బుక్క కులస్తులు పాల్గొనడం జరిగింది.



## చందుర్తి రుద్రంగి మండల కేంద్రాలలో ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

- అడిషనల్ ఎస్పీ చంద్రయ్య సీఐ వెంకటేశ్వర్లు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలోని ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ చంద్రయ్య సీఐ వెంకటేశ్వర్లు చందుర్తి రుద్రంగి కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## అల్మాస్పూర్ గ్రామంలో ఎయిర్టెల్ టవర్ వద్దన్నందుకు గ్రామస్తులపై ఫిర్యాదు

- గ్రామస్తులను పోలిస్టేషన్ పిలిపించిన పోలీసులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్పూర్ గ్రామంలో ఎయిర్టెల్ టవర్ నూతనంగా నిర్మాణం చేపడుతున్న సందర్భంగా కాలనీవాసులు అడ్డుకున్నారు.. తరచూ అనారోగ్యానికి గురికావాల్సి వస్తుందని ఇండ్లకు సమీపాన టవర్ వేయొద్దని అడ్డుకున్నారు సదరు సంస్థ నిర్వాహకులు ఎల్లారెడ్డిపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు పోలీసులు అల్మాస్పూర్ గ్రామస్తులను పోలీస్ స్టేషన్ పిలిపించి మాట్లాడుతున్నారు.



# అంగన్వాడీ వర్కర్స్& హెల్పర్స్ చేస్తున్నటువంటి దీక్షలకు కెవిపిఎస్ సంపూర్ణ మద్దతు తెలియజేయడం జరిగింది

**ఎమ్మిగనూర్ ఫిబ్రవరి 27నీలగిరి వార్త**

గత ఐదు రోజుల నుండి అంగన్వాడీ వర్కర్స్ & హెల్పర్స్ దీక్షల్లో కూర్చున్నప్పటికీ అధికారులు మాత్రం అటువైపు చూసిచూన్నట్లుగా వ్యవహరిస్తున్నారు వారు చేస్తున్నటువంటి పోరాటం న్యాయమైనదని కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఎస్ తిమ్మన్న డప్పు కళాకారుల సంఘం నాయకులు చిన్న రాజు అన్నారు అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీలను నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బడ్జెట్లో వారి కేటాయింపులే రుజువుగా నిలుస్తున్నాయని ×ఐసిడిఎస్సి బలోపేతం కావాలంటే ముందు అంగన్వాడీలు బాగుండాలని అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఆయాలకు కనీస వేతనం 20వేల రూపాయలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ చట్ట ప్రకారం అమలు చేయాలి అన్నారు అందుకనే వారు చేసేటువంటి పోరాటం న్యాయమైనదని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం వ్యతిరేక పోరాట సంఘం భావించి వారికి సంపూర్ణ మద్దతు ఇస్తూ వారు చేసేటువంటి పోరాటాలకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ గా అన్నివేళలా వారికి అండగా ఉంటామని అన్నారు.







# ముద్రగాడ పద్మనాభంని కలిసిన తోట

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి కిర్లంపూడిలో మాజీ మంత్రివర్యులు, వైఎస్ఆర్సిపి పిఎసి సభ్యులు ముద్రగడ పద్మనాభం ని, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ ముద్రగడ గిరిబాబు ని రాష్ట్ర వైఎస్ఆర్సిపి కార్యదర్శి తోట రామకృష్ణ మరియు భీమవరం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ చినిమిల్లి వెంకట రాయుడు మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా ప్రస్తుత రాజకీయ పరిణామాలు మరియు పార్టీ బలోపేతంపై పలు కీలక విషయాలను చర్చించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు టౌన్ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం,జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు ఇంటి వీర్రాజు పాల్గొన్నారు.




# అన్నిదానలు కన్నా అన్నదానం గొప్పదిమహా శివరాత్రి పురస్కారీంచుకుని భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమము

## - భక్తులు అందరూకి ఆహ్వానం

## ఆలయ చైర్మన్ చొల్లంగి శ్రీనివాసరావు

**కాకినాడ రూరల్ నీలగిరి వార్తా ప్రతినిధి**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ స్థానిక ఇంద్రపాలెం శ్రీ గౌరీ కేదారేశ్వర స్వామి ఆలయ వ్యవస్థాపకులు పిల్లి అప్పారావు ఆదేశాలు తో ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్న ఆలయ చైర్మన్ చొల్లంగి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహా శివరాత్రి పురస్కారీంచుకుని ఆదివారం మార్చి 1 తేదీన భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమమునకు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నిదానలు కన్నా అన్నదానం గొప్పది పత్రిక పూర్వకంగా భక్తులు అందరూ కి ఇదే ఆహ్వానమని తెలిపారు.









# అక్షరం రిపోర్టర్ కోటేశ్వరరావు ను పరామర్శించినటిడిపి, వైకాపా, జనసేన నాయకులు

**కొవ్వు రు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి : తాళ్లపూడి మండలం లో జర్నలిస్టుగా సేవలందిస్తున్న ఉదయ అక్షరం రిపోర్టర్ గంటా శ్రీరామ కోటేశ్వరరావు కు మాతృ యోగం జరిగింది. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న కోటేశ్వరరావు తల్లి శుక్రవారం తుది శ్వాస విడిచారు. మరణ వార్త తెలుసుకున్న నియోజకవర్గంలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు అధికారులు కోటేశ్వరావు నివాసానికి చేరుకుని ఆయనను పరామర్శించి ఆయన తల్లి గంటా రాజేశ్వరి ఆత్మకు శాంతి చేకూరాలని నివాళి అర్పించారు. నివాళు లర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ,వంబోలు పోసిబాబు, తోట రామకృష్ణ, గూడా విజయరాజు, బండ్రెడ్డి వెంకటేశ్వరరావు, యాళ్ళ బాబురావు, కంకిపాటి బాబురావు, యెల్లిన శ్రీనివాస్, పుప్పాల సత్యనారాయణ, ఐతం మణికంఠ, జన్నిపల్లి మణి, సత్తిబాబు, కవల నాగేశ్వరరావు,నరాలశెట్టి బొండియ్య,గండి రాంబాబు,పిట్టా శ్రీనివాస్, ప్రసాద్, చెవ్వూరి రాము, నామా ప్రకాశం, కైగాల శ్రీనివాస్, అంబటి కృష్ణ, కాకర్ల సత్యేంద్ర,



కూచిపూడి గణపతి, ఉప్పులూరి రమేష్, మద్దుకూరి శంకర్, కొసన శివ, రాజ్ కుమార్,గణేష్, పప్పుప్పల నాని, వల్లభశెట్టి శ్రీను, విత్తం నాని, ధాకే రాజు, కొమ్మిరెడ్డి పరశ రామారావు, దేవన సత్తిబాబు, లింగంపల్లి సుధీర్, బరిగంటి శీను, సంఘటి రాము తదితరులు ఉన్నారు.

# పల్లె నిద్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై నరేంద్ర

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

చాగల్లు ప్రజలతో మమేకమై గ్రామాలలో శాంతి భద్రతలను మెరుగు పరచడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పల్లెనిద్ర కార్యక్రమాన్ని చేపట్టిందని ఎస్సై కె నరేంద్ర తెలిపారు.తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాల ప్రకారం కొవ్వూరు డిఎస్పి డి దేవకుమార్ రూరల్ సీఐ కె విజయబాబు పర్యవేక్షణలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని చేపట్టినట్టు చాగల్లు ఎస్సై నరేంద్ర తెలిపారు. చాగల్లు మండలం, మల్లవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో పల్లెనిద్ర కార్యక్రమాన్ని ఎస్సై నరేంద్ర నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు మరింత చేరువుగా ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి అలాగే ప్రతి గ్రామంలో ప్రజలు తో మమేకమై పనిచేయడానికి పల్లె నిద్ర కార్యక్రమం వినియోగంఅవుతుందన్నారు.గ్రామంలోని సమస్యలను అక్కడి ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి తెలుసుకున్నారు. అదేవిధంగా వారితో ఏమైనా అత్యవసర పరిస్థితి ఏర్పడితే వెంటనే పోలీసు వారి సహాయం కోసం 100/112 కు గాని ఫోన్ చేయాలని చెప్పినారు. అంతేకాకుండా మహిళల పట్ల జరిగే నేరాలపై మరియు సైబర్ నేరాలపై అవగాహన కల్పించినారు. రాబోవు వేసవి దృష్ట్యా జరిగే



దొంగతనాలను ఎలా అరికట్టాలో ప్రజలకు వివరించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రజలు పాల్గొన్నారు.

# పన్నెండువేలు క్రియాశీలక సభ్యత్వాలు లక్ష్యం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు నియోజకవర్గం లో 12 వేలు క్రియశీలక సభ్యత్వాలు నమోదు చేసే విధంగా ప్రతి జనసేన సాధక్ సభ్యులు పనిచేయాలని కొవ్వురు నియోజకవర్గ మూడు మండలాల నాయకులు పిలుపు నిచ్చారు.నియోజకవర్గ ఇంచార్జ్ టీవీ రామారావు అధ్యక్షతన శుక్రవారం తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో జనసేన మండల స్థాయి సమావేశం నిర్వహించి పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రారంభోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల జనసేన నాయకులు మాట్లాడుతూ.. పార్టీ క్రియా శీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రతి ఒక్కరూ ఒక ఉద్యమంలో చేపట్టాలని పిలుపునిచ్చారు నియోజకవర్గంలో 12, వేలు సభ్యత్వాలు నమోదు చేసే విధంగా ప్రతి సాధక్ పనిచేయాలని అన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రారంభించిన జనసేన ఉద్యమి సాధక్, ప్రదాత, క్రియాశీలక సభ్యత నమోదు కార్యక్రమం కొవ్వూరు నియోజకవర్గం, తాళ్లపూడి మండల జనసేన నాయకులు సమిష్టిగా పనిచేసి 12 వేలు క్రియాశీలక సభ్యత్వాలు చేసే విధంగా కృషి చేయాలని చెప్పారు. నియోజవర్గం అభివృద్ధి పథంలో నడుస్తూ జిల్లాలోనే అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కొలుకుల పెద్ద బ్బులు , ఆటపాకాల శేఖర్, సిద్దా



రామకృష్ణ, కల్లూరి సుబ్రహ్మణ్యం, రాగు వీర్రాజు,తైలం పోసరావు,ఏసులంక తాతరావు,విత్తం నాని, చెవ్వూరి రాము, కాకర్ల సురేష్, సంగిడి రాము,పూలపల్లి బాలకృష్ణ, గోలి కుమార స్వామి,గెడ్డం భాస్కర్ రావు, సిద్ధంశెట్టి స్వామి, సాయినా సుబ్బారావు, యండపల్లి నాగేంద్ర నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్ణభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థుల ప్రతిభ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు స్వర్ణ భారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్, ధర్మవరం లో జరిగిన టాలెంట్ ఫెస్ట్ విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే వేదికగా నిలిచింది. సైన్స్ డే సందర్భంగా ప్రతిభావంతులైన శాస్త్రీయ విద్యార్థులను ప్రోత్సహించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి అతిథిగా జయధ్వని సంపాదకులు పరసరాధాకృష్ణ విచ్చేసి విద్యార్థుల ప్రదర్శనలను తిలకించి అభినందించారు. కార్యక్రమం లో విద్యార్థులు ఏకపాత్రాభినయం, శాస్త్రీయ నృత్యాలు, గణిత సూత్రాలు-వేగవంతమైన పరిష్కారాలు, అబాకస్ విజువలైజేషన్, స్పీడ్ క్యాలిక్యులేషన్స్, సైన్స్ ఎగ్జిబిట్స్ - ప్రయోగాలు వివరణ , శాస్త్రవేత్తల ఆవిష్కరణ వివరాలు, సామాజిక మరియు రాజకీయ విశ్లేషణ, ఇంగ్లీష్ గ్రామర్ అండ్ స్పెల్ బి, తెలుగు పద్యాల వాచనం, ఆర్ట్ ప్రదర్శనలు, పిరియాడిక్ టేబుల్ వివరణ, కంప్యూటర్ షార్ట్ కట్స్ ప్రదర్శన తదితర అంశాలలో ప్రతిభను కనపరిచారు. స్కూల్ యాజమాన్యం ఏర్పాటుచేసిన ఆర్ట్ గ్యాలరీ మరియు పుస్తక ప్రదర్శన ఆకట్టుకు న్నాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణ రాజు మాట్లాడుతూ




శాస్త్ర విజ్ఞానం దేశ అభివృద్ధికి బలమని చిన్న వయస్సు నుండి సైన్స్ పై ఆసక్తి పెంచుకుంటే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. ప్రిన్సిపాల్ పద్మ ఇతర అధ్యాపక బృందం, విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# సంస్థాగత పటిష్టతతో ప్రజలతో మమేకమైన

## వైఎస్ఆర్సిపి గూడూరు శ్రీనివాస్

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

రాజమండ్రి సంస్థాగత పటిష్టతతో వైఎస్ఆర్సిపి ప్రజా సమస్యలపై మమేకమైందని రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులంతా పనిచేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల డొల్లతనం ప్రజలు ఇప్పటికే గుర్తించారని, జగన్మోహన్ రెడ్డిని ని కాదని తామంతా మోసపోయామని వివిధ వర్గాల ప్రజలు గుర్తించడం వల్లే జగన్ ఎక్కడకు వెళ్లిన విశేష ఆదరణ లభిస్తోందని అన్నారు. కూటమి ప్రభుత్వం కల్తీల ప్రభుత్వమని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి.. ప్రతిపక్షం పై విషం కక్కుతూ ప్రజల దృష్టిని మళ్లించడానికే నిరంతరం పనిచేస్తున్నారు తప్ప పాలనపై దృష్టి లేదని ఆరోపించారు.కొవ్వూరు నియోజకవర్గం సీనియర్ నాయకులు, ప్రచార కమిటీ జిల్లా మాజీ అధ్యక్షులు తోట రామకృష్ణకు వైయస్ఆర్సీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన నేపథ్యంలో రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ శుక్రవారం డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి తన పదవి నేపథ్యంలో డాక్టర్ గూడూరి శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ సత్కరించారు. డాక్టర్ గూడూరి శ్రీనివాస్ కు తోట రామకృష్ణ అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి తైలవర్ణ చిత్రాన్ని జ్ఞాపికగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీ సంస్థాగత పటిష్టతకు కృషి చేస్తూ మళ్లీ జగన్ సీఎం చేయడమే లక్ష్యంగా మనమంతా పనిచేయాలని, ప్రజా సమస్యల పట్ల ప్రజలకు బాసటగా నిలిచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చే విధంగా అహర్నిశలు పనిచేయాలని సూచించారు."వెన్నంటే ఉంటాం..గెలిపించే తీరుతాం"-రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణలివైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంగా , అధినేత జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు అందరూ సమిష్టిగా పనిచేస్తూ ప్రజాపక్షాన పనిచేస్తుందని రాష్ట్ర కార్యదర్శి ఈ సందర్భంగా తోట రామకృష్ణ అన్నారు.



జిల్లాలో అన్ని సీట్లు తిరిగి వైయస్సార్సీపి కైవసం చేసుకునే విధంగా శక్తివంచన లేకుండా పనిచేస్తామని, రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ విజయం సాధించే వరకు వెన్నంటే ఉండి గెలిపించి తీరుతామని తోట రామకృష్ణ అన్నారు. కూటమి పాలకుల వైచిత్రిని ప్రజల అర్థం చేసుకున్నారని ప్రజా సమస్యలను పరిష్కరించకుండా డైవర్షన్ పాలిటిక్స్ తో వైఎస్ఆర్సిపి పై కుట్రలు చేస్తూ నెట్టుకొస్తున్న కూటమి నైజాన్ని ప్రజలు గుర్తించారన్నారు. అందుకే జగన్మోహన్ రెడ్డి ఎక్కడికి వెళ్లినా అశేష జన స్పందన లభిస్తోందని చెప్పారు. డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ను, జిల్లాలోని అన్ని అసెంబ్లీలను ఈసారి గెలిపించుకు తీరుతామన్నారు. ఈ కొవ్వూరు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిట్టూరి అన్నవరం, తాళ్లపూడి మండల కాపు సంఘం అధ్యక్షులు నామా ప్రకాశం, ఆర్టిఏ యాక్ట్ జిల్లా అధ్యక్షులు ఇంటి వీర్రాజు, శివాలయం ట్రస్ట్ మాజీ అధ్యక్షులు ఎండపల్లి వీర వెంకటరావు తదితర కాపు సామాజిక నాయకులు మాట్లాడుతూ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ వైద్య వృత్తిలో ప్రజలకు సేవ చేస్తూ.. ఇటు పార్టీకి, అటు ప్రజలకు విశేషమైన సేవలు అందిస్తున్నారు.



# విరోష్ జంట పోస్టులకు మిలియన్లకొద్దీ వ్యూస్

టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ-రష్మికలు మూడు ముళ్ల బంధంతో ఒక్కటయిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 26, గురువారం ఉదయం 10 గంటల 10 నిమిషాలకు విజయ్, రష్మిక మెడలో తాళి కట్టడంతో వీరి వివాహం సంప్రదాయబద్ధంగా పూర్తయ్యింది. కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరైన ఈ వేడుక రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో హిందూ సాంప్రదాయాల ప్రకారం ఘనంగా జరిగింది. పెళ్లి అనంతరం నూతన దంపతులు తమ ఆనందాన్ని అభిమానులతో పంచుకున్నారు. ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వివాహ వేడుక ఫోటోలను షేర్ చేస్తూ రష్మిక హృదయాన్ని తాకే సందేశాన్ని పోస్ట్ చేశారు. హాయ్ మై లవ్స్.. నా భర్త విజయ్ దేవరకొండని పరిచయం చేస్తున్నాను అంటూ ప్రారంభించిన ఆమె, విజయ్ తన జీవితంలో ఎంత ప్రత్యేకమో భావోద్వేగంగా వివరించారు. నిజమైన ప్రేమ అంటే ఏమిటో చూపించిన వ్యక్తి విజయ్ అని, ప్రతిరోజూ పెద్ద కలలు కనమని ప్రోత్సహించిన వ్యక్తి ఆయనేనని చెప్పారు. తనలోని పాజిటివిటీని వెలికితీసిన వ్యక్తి విజయ్ అంటూ, 'నేను ఈ వ్యక్తి గురించి ఒక పుస్తకం రాయగలను' అని రష్మిక పలు ఫొటోలు షేర్ చేశారు. అలానే విజయ్ దేవరకొండ కూడా భావోద్వేగ పోస్టుతో అభిమానులను ఆకట్టుకున్నారు. ఒక రోజు ఆమెను చాలా మిస్ అయ్యాను. ఆమె ఉంటే నా రోజు ఇంకా బాగుండేదని అనిపించింది. ఆమెతో ఉంటే ఎక్కడైనా ఇంటి అనుభూతి కలుగుతుందని భావించాను. అందుకే నా బెస్ట్ ఫ్రెండ్‌ను నా భార్యగా చేసుకున్నాను. 26.02.2026' అంటూ తన ప్రేమను వ్యక్తం చేస్తూ పిక్స్ షేర్ చేశారు. అయితే విజయ్ దేవరకొండ పెట్టిన పోస్ట్‌కి కొద్ది గంటలలోనే 13 మిలియన్స్‌కి పైగా వ్యూస్ రాగా, రష్మిక పోస్ట్‌కి 15 మిలియన్స్‌కి పైగా వ్యూస్ వచ్చినట్టు తెలుస్తుంది. అంటే ఇద్దరికి కలిపి 28 మిలియన్స్‌కి పైగానే వ్యూస్ వచ్చాయి. ఇది సరికొత్త రికార్డ్ అంటున్నారు. భారతీయ సెలబ్రిటీల వివాహ జీవితాలలో ఇదో సరికొత్త రికార్డ్ అని చెబుతున్నారు. ఇక వీరి రిసెప్షన్ మార్చి 4న హైదరాబాద్ వేదికగా అట్టహాసంగా జరగనున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ నూతన దంపతులు కలిసి రణబాలి అనే పీరియడ్ యాక్షన్ డ్రామాలో నటిస్తున్నారు. భార్యాభర్తలుగా మారిన తర్వాత వీరిద్దరూ కలిసి నటిస్తున్న తొలి చిత్రం ఇదే కావడం విశేషం.



# కామెడీలో కథాత్మక జోడింపు విష్ణు విన్యాసం మూవీ

శ్రీవిష్ణుని మ్యాన్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ అనే పేరుంది. దానికి తగ్గట్టే 'విష్ణు విన్యాసం' సినిమాను మొదట్నుంచీ పూర్తి వినోదాత్మక చిత్రంగా ప్రచారం చేశారు. శ్రీవిష్ణు కామెడీ మూవీ అనగానే ఆడియన్స్‌లో అంచనాలు కామన్. దాంతో నిర్మాణంలో ఉండగానే సినిమాపై హైప్ మొదలైంది. దానికి తగ్గట్టు ప్రచార చిత్రాలు కూడా సినిమాపై అంచనాలు పెంచాయి. 'విష్ణు విన్యాసం' అనే టైటిల్ పెట్టి తొలి అడుగులోనే ఆడియన్స్‌లో మార్కులు కొట్టేశాడు దర్శకుడు యదునాథ్ మారుతీరావు. విష్ణు(శ్రీవిష్ణు) ఓ కాలేజ్‌లో ట్రైనీ లెక్చరర్‌గా పని చేస్తుంటాడు. తను పర్మినెంట్ అవ్వాలంటే అల్రెడీ అక్కడ పనిచేస్తున్న లెక్చరర్స్‌లో ఎవరో ఒకరి దగ్గర అసిస్టెంట్‌గా కొన్నాళ్లు పనిచేయాలి. తనెవరి దగ్గరైతే పనిచేశాడో.. వాళ్లకు విష్ణు ప్రవర్తన, కేపబులిటీ నచ్చితే.. వాళ్లు కాలేజ్ హై కమాండ్‌కి రిఫర్ చేస్తే అప్పుడు అతను పర్మినెంట్ లెక్చరర్ అవుతాడు. దీనికోసం సర్వవిధాలా ప్రయత్నిస్తుంటాడు విష్ణు. అయితే.. విష్ణుని ఎలాగైనా కాలేజ్ నుంచి పంపించేయాలని కొందరు లెక్చరర్స్ ప్రయత్నిస్తుంటారు. విష్ణుని ఎవరి దగ్గరా చేరనీయకుండా పావులు కదుపుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో అదే కాలేజ్‌లో పనిచేస్తున్న లేడీ లెక్చరర్ మనీషా(నయన్‌సారిక) విష్ణుని తన అసిస్టెంట్‌గా చేర్చుకుంటుంది. మనీషా అదొక టైప్. అన్ని వ్యసనాలూ ఉన్నట్టు కనిపిస్తున్న మనీషా దగ్గర తప్పక పనిచేస్తుంటాడు విష్ణు. కొన్ని నాటకీయ పరిణామాల కారణంగా మనీషా, విష్ణు ప్రేమలో పడతారు. పెళ్లి కూడా చేసుకోవాలనుకుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో విష్ణుకు మనీషాకు సంబంధించిన ఓ నిజం తెలుస్తుంది. ఇంతకీ ఏవిటా నిజం? అసలు అన్ని వ్యసనాలూ ఉన్న అమ్మాయిలా మనీషా ఎందుకు కనిపించింది? అసలు శ్రీవిష్ణుకు మనీషా ఎందుకు దగ్గరైంది? మనీషాకూ, విష్ణుకీ పెళ్లి జరిగిందా? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ. కథలోని కాంప్లిట్టే వైరైటీగా ఉంది. ప్రారంభం నుంచి ప్రశ్నలతోనే కథను మొదలుపెట్టాడు దర్శకుడు యదునాథ్ మారుతీరావు. జాతకాలను అతిగా విశ్వసించే హీరో.. జాతకంలో ఉండకూడని లోపం ఉన్న హీరోయిన్. ఇలాంటి ఇద్దరూ ప్రేమలో పడితే?.. అనేది ఈ కథలో కొత్తపాయింట్. దాన్ని దర్శకుడు మారుతీరావు వినోదాత్మకంగా చెప్పాడు. ఒకానొక దశలో హీరోయిన్ క్యారెక్టర్‌పైనే ఆడియన్స్‌కి అనుమానం కలిగేలా చేశాడు. ఈ క్రమంలో బాగా నవ్వించాడు కూడా. ఇంట్రవెల్ బ్యాంగ్‌లో అసలు విషయం రివీల్ చేసి, అందరికీ షాక్ ఇచ్చాడు. సెకాండాఫ్ అంతా అసలు కథను నడిపించాడు. చివరకు వినోదాత్మకంగా ముగింపు పలికాడు. ఓ విధంగా ఇది హీరోయిన్ కథ. ఆమె జీవితంలోకి హీరో రావడం, ఆమె జీవితానికి ఓ అర్థాన్నివ్వడంతో కథ ముగిసింది. మొత్తంగా ప్రథమార్థం కామెడీగా, ద్వితీయార్థం కాస్తంత కామెడీ, కాస్తంత ఎమోషన్స్‌తో సరదాగా సినిమా గడిచిపోయింది..ఎప్పటిలాగే మంచి జోష్‌తో తెరపై శ్రీవిష్ణు సందడి చేశారు. మ్యాన్ ఆఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ అనే బిరుదుని సార్థకం చేశాడు. ఇక ఇందులో కీలక పాత్ర పోషించిన నయన్‌సారిక కూడా చాలా బాగా నటించింది. నిజానికి ఆ అమ్మాయిది చాలా బరువైన పాత్ర. అతి తక్కువ పిరియడ్‌లో ఇంత మంచి పాత్ర దొరకడం నిజంగా తన అదృష్టమే. ఇక కమెడియన్ సత్య ఎప్పటిలాగే అందర్నీ నవ్వించాడు. ఇక మిగతా నటీనటులంతా తమతమ పాత్రలకు న్యాయం చేశారు.








# దీపిక అవకాశాలు చేజార్చు కుంటోందా ?

బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపికా పదుకొణెళి ఇటీవల వరుస వార్తలతో ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారుతున్నారు. ఆమె కండీషన్స్ కారణంగా ఇప్పటికే ఒప్పుకున్న ప్రాజెక్టులు చేజారిపోతున్నాయనే ప్రచారం గత కొద్ది రోజులుగా నడుస్తోంది. ముఖ్యంగా టాలీవుడ్‌లో భారీ స్థాయిలో తెరకెక్కుతున్న స్పిరిట్, కల్కి 2 చిత్రాల నుంచి ఆమె బయటకు వచ్చినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజాగా మరో హాలీవుడ్ అవకాశం కూడా చేజారిందనే టాక్ వినిపిస్తోంది. హాలీవుడ్‌లో పాపులర్ సిరీస్‌గా రూపొందిన ది వైట్ లోటస్ నాలుగవ సీజన్ కోసం దీపికా పదుకొనే పేరును మేకర్స్ పరిశీలించినట్లు సినీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. గ్లోబల్ రీచ్ ఉన్న ఈ సిరీస్‌లో నటించే అవకాశం దక్కింది అంటే అంతర్జాతీయంగా మంచి గుర్తింపు దక్కే అవకాశం ఉంటుంది. అయితే ఈ ప్రాజెక్ట్ కోసం మేకర్స్ ఆమెను ఆడిషన్‌కు రావాలని కోరినట్లు సమాచారం. కానీ, తాను ఆడిషన్‌కు హాజరు కాలేనని దీపికా స్పష్టం చేసినట్లు టాక్ వినిపిస్తోంది. దీంతో ఆమె స్థానంలో మరో నటిని ఎంపిక చేసుకునే దిశగా 'ది వైట్ లోటస్' టీమ్ ముందుకు సాగిందని తెలుస్తోంది. ప్రముఖ అంతర్జాతీయ సిరీస్‌లో నటించే అవకాశం కోల్పోయిందనే వార్తలతో దీపికా అభిమానులు నిరాశకు గురవుతున్నారు. ఇప్పటికే కొన్ని పెద్ద ప్రాజెక్టుల నుంచి బయటకు వచ్చిన నేపథ్యంలో, హాలీవుడ్ కమ్‌బ్యాక్‌కు ఇది మంచి అవకాశంలా భావించకుండా ఇలా ఎందుకు బయటకు వచ్చిందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.